# వేములవాడలో జన జాతర



16లో...


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 12, ఫిబ్రవరి 2024 | 8 పేజీలు


# పెద్దపల్లి పార్లమెంట్‌లో మారనున్న రాజకీయ ముఖచిత్రం

2 లో..



గోదావరిఖని, ప్రభాతవార్త: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ రాజకీయ ముఖ చిత్రం మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికలు మరో రెండు నెలల సమయం ఉన్నప్పటికీ ఇక్కడ వివిధ రాజకీయ పార్టీల నాయకులు టికెట్ల వేట ప్రారంభించారు. అందులో భాగంగా ఒక పార్టీ నుంచి మరొక పార్టీకి మారి పార్టీలను ఫిరాయిస్తున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేతకాని ఏకంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే 1998-1999వ సంవత్సరంలో రెండు సార్లు టిడిపి అభ్యర్థిగా గెలుపొందిన డాక్టర్ చెలిమల సుగుణ కుమారి కూడా ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ మేరకు ఆమె హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ తరుపున టికెట్ కోసం దరఖాస్తులు కూడా చేశారు. కాగా పెద్దపల్లి పార్లమెంట్‌లో ప్రముఖుల మూడు రాజకీయ పార్టీల టికెట్ల కోసం వారి వారి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎంపీ, ఓ మాజీ ఎంపీ
- బిఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- అభ్యర్థి కోసం అన్వేషణలో భాజాపా, పోటీలో ముగ్గురు

## ఈవీఎంల ఎఫ్ఎల్‌సి పారదర్శకంగా నిర్వహణ

జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్

2 లో..

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: జాతీయ ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ పారదర్శకంగా ఇంజనీర్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్ తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు ఈవీఎం గోడౌన్‌లో నిర్వహిస్తున్న ఈవీఎం యంత్రాల ఎఫ్ఎల్‌సి ఆయన ఆదివారం పరిశీలించారు.



## బిజెపి పోరాట ఫలితమే రాష్ట్రంలో కాంగ్రెస్‌కి అధికారం

- కాంగ్రెస్, టిఆర్ఎస్ లోపాయికార ఒప్పందంతోనే కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించడం లేదు
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

చందుర్తి, ప్రభాతవార్త: బిజెపి పార్టీ చేసిన పోరాటంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లోపాయికారి ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయని, అందుకే కాంగ్రెస్ పార్టీ నేటికి అభ్యర్థిని ప్రకటించడం లేదని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు.



# పెద్దపల్లి పార్లమెంట్‌లో మారనున్న రాజకీయ ముఖచిత్రం

మొదటి పేజి తురువాయి..

**కాంగ్రెస్ పార్టీలో ముగ్గురు ప్రముఖుల పోటీ...** పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలో ముగ్గురు ప్రముఖ నాయకులు పోటీ పడుతున్నారు. ఇందులో మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ జి.వెంకటస్వామి మనువడు, మాజీ ఎంపీ, ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జి.వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీకృష్ణ ఈ సారి ఎన్నికలలో పార్లమెంట్ సభ్యులుగా తన తాత సీటు అయిన పెద్దపల్లి నుంచి వారసునిగా పోటీ చేస్తానని అత్యంత ఉత్సాహంలో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. వంశీ కృష్ణ తండ్రి డాక్టర్ వివేక్, తాత జి.వెంకటస్వామి ఈ పెద్దపల్లి నుంచి గెలుపొందిన దరిమిలా తన రాజకీయ జీవితం కూడా పెద్దపల్లి నుంచి అరంగేట్రం కావాలని కూడా వంశీ కృష్ణ భావిస్తున్నారు. అలాగే ఇటీవల భాజాపా నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వివేక్ వెంకటస్వామి సైతం తాను కాంగ్రెస్ పార్టీలో చేరే సమయంలో టికెట్ కుమారుడు వంశీకృష్ణకు పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అంగీకరించారని కూడా ప్రచారం జరుగుతుంది. ఇక మరో ఆశావాహురాలైన మాజీ ఎంపీ డాక్టర్ చెలిమల సుగుణ కుమారి కూడా టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తాను పెద్దపల్లి ఎంపీగా ఎన్నికయ్యారు. ఒక ఏడాది కాలం తర్వాత మధ్యంతర ఎన్నికలు జరిగాయి. అయిన ఆమె రెండవ సారి విజయం సాధించారు. మరో కీలకమైన విషయం ఏమిటంటే తన భర్త రాజేంద్ర ప్రసాద్ కూడా మంథని స్వస్థలం కావడం గాకుండా రాష్ట్ర మంత్రి కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో మంచి స్నేహితుడు కావడమే కాక వీరిద్దరి మధ్య బంధుత్వం కూడా ఉండటంతో సుగుణ కుమారి ఈ సారి పార్లమెంట్ టికెట్ తనదే అనే ధీమాలో ఉన్నారు. మూడవ ఆశావాహులు ప్రస్తుత ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీగా తానే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న తాను కూడా కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పెద్దలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆశీస్సులతో పార్టీలో చేరారని ఆయనకు టికెట్ ఇస్తారన్న నమ్మకంతోనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారని ప్రచారం జరుగుతుంది. అలాగే కాంగ్రెస్ పార్టీలో మరో యువ నాయకుడు ప్రముఖ రియాల్టర్, సినీ నిర్మాత, మైత్రి రిసార్ట్స్ అధినేత ఆసంపల్లి శ్రీనివాస్ కూడా పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆసంపల్లి శ్రీనివాస్ పెద్దపల్లి జిల్లా సమీపంలోని తేలుకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈయన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రధాన అనుచర వర్గంలో కూడా ఒక ప్రముఖులు. ఈయన ఎస్సీ కులంలో ఉప కులం కూడా టికెట్ కేటాయింపులో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**బిఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ ?**


ఇక రెండు నెలల క్రితం వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్–బిఆర్ఎస్ పార్టీలో సీనియర్ శాసన సభ సభ్యులుగా కొనసాగడమే కాకుండా ఆయన ఉద్యమ కాలంలో కూడా ప్రముఖ పాత్ర పోషించారు. తొలుత రామగుండం, మేడారం నియోజక వర్గం నుంచి 2004లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తరువాత ధర్మపురి నుంచి నాలుగు పర్యాయాలు వరుసగా గెలుపొందిన ఘనత మాత్రమే కాకుండా అవివాదస్పదమైన నాయకులుగా పేరు గాంచారు. వీటన్నింటికి మిన్నగా పార్టీ నాయకత్వానికి విధేయత, నమ్మకంతో పార్టీలో చిన్న పెద్ద అందరినీ కలుపుకొని పోయే వ్యక్తిగా కొప్పుల ఈశ్వర్ మంచి పేరుతో ఉన్నారు. ధర్మపురి నుంచి నాలుగు సార్లు పోటీ చేసి ఓటమి పొందిన కాంగ్రెస్ పార్టీ నాయకునిపై మొన్నటి ఎన్నికలలో ఓటమి పాలయ్యారు. అయితే స్వతహాగా ఈశ్వర్ సింగరేణి కార్మిక కుటుంబం నుంచి రావడమే కాక ఆయన కూడా సింగరేణి కార్మికుడు కావడం సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో కూడా కార్మిక వర్గం ఆదరిస్తారనే అంఛనాలు కూడా కొప్పుల ఈశ్వర్ అభ్యర్థిత్వంపై ఊహాగానాలు ఉన్నాయి. కార్మిక నాయకుడిగా కూడా ఆయనకు అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నాయి. ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం కూడా ఈశ్వర్ లాంటి సీనియర్ నాయకత్వాన్ని ఎంపిక చేస్తారని ఈ ప్రాంతంలో చర్చ జరుగుతుంది. ఇక బాల్క సుమన్‌పేరు కూడా మొన్నటి వరకు పరిగణలోకి వచ్చిన ఈ మధ జరిగిన వివాదాలు ఆయనకు పూర్తి మైనస్ అయిందని చెప్పవచ్చు. మాజీ మంత్రిగా గోదావరిఖని ప్రాంతానికి చెందిన వ్యక్తిగా ఈశ్వర్ అని రకాల అర్హతలు ఉన్నట్లు పార్టీ వర్గీయులు భావిస్తున్నారు.

**బిజెపిలో ఇద్దరి మధ్యనే పోటీ కీలకం**

**- మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య వర్సెస్ సోగాల కుమార్**

భారతీయ జనతా పార్టీలో టికెట్ ఆశిస్తున్న ఆశావాహులు దాదాపుగా పది మంది అభ్యర్థులు ఉన్నప్పటికీ ఇందులో మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్ఎస్ బాల్యం నుంచి స్వయం సేవక్, ఆ తర్వాత భారతీయ జనతా పార్టీలో జిల్లా స్థాయి నుంచి అనేక పదవీ బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న ఆశావాహులలో తన అభ్యర్థిత్వంనే పార్టీ ఖరారు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. సంఘ్ పరివార్‌లో తాను ఉన్నానని, ఆర్ఎస్ఎస్‌లో శిక్షణ పొందిన అనుభవం గల కార్యకర్తగా తనకకే మార్కులు పడతాయని, ఇప్టపి వరకు తాను బిజెపి అభ్యర్థిగా ఎమ్మెల్యేగా, ఎంపీగా పోటీ చేశానని తెలిపారు. 1994లో మేడారం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేసి ఆ రోజులలో 13వేల ఓట్లు పొంది డిపాజిట్ సాధించిన వ్యక్తిగా తానే ఉన్నానని, అలాగే 1998వ సంవత్సరంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా, బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 1,58,979తో 19.5శాతం ఓట్లు సాధించాలనని, అసెంబ్లీకి పోటీ చేసిన పార్లమెంట్‌కు పోటీ చేసిన బిజెపి కనీసం ఓట్లు పొందిన ఘనత కూడా నాదేనని కాసిపేట లింగయ్య వాధిస్తున్నారు. అలాగే పార్టీ అధిష్టానం పెద్దలకు దేశ ప్రధాన మంత్రి నేంద్ర మోడీ, అమిత్ షా లాంటి హైకమాండ్ నాయకుల అందరికీ పంపానని, త్వరలో ఢిల్లీ వెళ్లి వ్యక్తిగతంగా కూడా అందరినీ కలిసి స్వయంగా తన వివరాలు వివరించి, అన్ని విధాల పరిచయాలు సద్వినియోగం చేసుకుంటానని తెలిపారు. ఇక గత పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి నుంచి పోటీ చేసిన సోగాల కుమార్ ఈసారి కూడా గట్టి ప్రయత్నంతో ఉన్నారు. ఆయన ప్రస్తుతం బిజెపి జాతీయ దళిత మోర్చ విభాగానికి జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ధర్మపురి నుంచి కూడా రెండు సార్లు ఎమ్మెల్యేగాపోటీ చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో ఎస్.కుమార్ 92,606తో 9.55శాతం ఓట్లు సాధించారు. ఈసారి కూడా పార్టీ టికెట్ తనకే అని ధీమాలో ఉన్నారు.

# బిజెపి పోరాట ఫలితమే రాష్ట్రంలో కాంగ్రెస్‌కి అధికారం





మొదటి పేజి తురువాయి..

ప్రజాహిత యాత్ర కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం లింగంపేట, మల్యాల, చందుర్తి, రామన్నపేట, నర్సింగాపూర్ తదితర గ్రామాల్లో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్నో సంవత్సరాల కల రామమందిరం నిర్మాణం పూర్తయిందని అన్నారు. దేశంలో బిజెపి పార్టీకి 400 ఎంపీ స్థానాలు వస్తున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వృథా అవుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అటు, ఇటు కానీ పార్టీ అని అన్నారు. ఇండియా కూటమిని విశ్వసించకనే నితీష్ కుమార్, మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారని అన్నారు. రాజీవ్ గాంధీ మరణానంతరం రాహుల్ వెస్లీ పేరును రాహుల్ గాంధీగా మార్చుకున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అవగాహన లేని బడ్జెట్‌గా అభివర్ణించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారెంటీలను ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. శస్త్ర చికిత్సకు ముందు కెసిఆర్‌కు ప్రజల్లో సానుభూతి ఉండేదని, ప్రస్తుతం ఇప్పుడు ఆ సానుభూతి పూర్తిగా పోయిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రం ప్రచారం చేసుకుందని అన్నారు. వేములవాడ నియోజక వర్గానికి ఇప్పటి వరకు కేంద్రం 600 కోట్లను మంజూరు చేసిందని అన్నారు. తాను కరీంనగర్ ఎంపీగా 12వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామంటే కెసిఆరే అడ్డుకున్నారని అన్నారు. కెసిఆర్ కుటుంబం అధికారంలో ఉన్నప్పుడు ప్రజల రక్తాన్ని కూడా పీల్చుకున్నారని అన్నారు. ఉద్యోగుల కోసం 317 జీవో రద్దు కోసం పోరాటం చేశానని గుర్తు చేశారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ఎప్పుడూ కూడా విలాసాలకు పోకుండా ప్రజల కోసమే పోరాటం చేశానని గుర్తు చేశారు. 150 రోజుల పాటు 1600 కిలోమీటర్ల పాదయాత్ర చేసి, ప్రజలను చైతన్యవంతులను చేయడం జరిగిందని అన్నారు. నర్సింగాపూర్ గ్రామంలో కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. లింగంపేట గ్రామంలో రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గన్‌పాల్ సూర్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, వేములవాడ నియోజక వర్గ నాయకులు చెన్నమనేని వికాస రావు, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, నాయకులు చిర్రం తిరుపతి, రాకేష్, ఎర్ర మహేష్, రేగుల మల్లికార్జున్, కుమ్మరి శంకర్, అంబాల శ్రీకాంత్‌తోపాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఈవీఎంల ఎఫ్ఎల్‌సి పారదర్శకంగా నిర్వహణ

మొదటి పేజి తురువాయి..



ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో పారదర్శకంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ ప్రతినిధి సత్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యాణ ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సంఘం తెలంగాణ గీత కార్మికుల సంఘం

*నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సంఘం తెలంగాణ గీత కార్మికుల సంఘం అని వృత్తి సంఘాల జిల్లా నిర్మాణ బాధ్యులు పంజాల రమేష్, బైరి తిరుపతి గౌడ్ వరంగల్ జిల్లా కార్యదర్శి అన్నారు. ఆదివారం నర్సంపేట ద్వారకపేట రోడ్డు గీత కార్మికుల మండపం వద్ద క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కార్మికులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం ప్రథమంగా పార్లమెంట్లో ఎంపీ ధర్మ భిక్షం గౌడ్ మాట్లాడి గీత కార్మిక సంఘం అలాంటి మహానుభావుల పోరాట స్ఫూర్తితో రానున్న రోజుల్లో గీత కార్మికులకు 5వేల పెన్షన్ ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడిన కార్మికునికి అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం ప్రవేశపెట్టి అన్ని సంక్షేమ పథకాలు గీత కార్మికులకు అందేవిధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దమనుషులు పాలకుర్తి కృష్ణ గౌడ్, గాదగోని శంకర్ గౌడ్, రవి గౌడ్, వెంకటేష్ గౌడ్, సాంబయ్య గౌడ్, వృత్తి సంఘాల నాయకులు గోవర్ధన్, మియాపురం పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కళ్యాణమండపంలో అగ్నిగుండ ప్రవేశం

*నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

మాఘ శుద్ధ విదియ వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారుతో 102 గోత్రవైశ్యులు అగ్ని గుండ ప్రవేశం చేసుకొని ఆత్మ సమర్పణ చేసినారు. కావున ప్రతి మాఘ శుద్ధ విదియ రోజు శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం నిర్వహిస్తారు. అందులో భాగంగా నర్సంపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆదివారం పవిత్ర నది జల కలశములతో శ్రీ శివాంజనేయ స్వామి గుడి వద్ద నుండి ఊరేగింపుగా అమ్మవారి గుడికి వచ్చి 108 అష్టోత్తర గట గోక్షిర అభిషేకము నిర్వహించారు. అనంతరం వాసవి హోమము నిర్వహించారు. సాయంత్రం సామూహిక లలిత సహస్రనామ పారాయణంతో ఈ కార్యక్రమం ముగిస్తుంది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు అంచురు కృష్ణమూర్తి, పిన్నా రామనాథం, శింగిరికొండ మాధవశంకర్, వంగేటి గోవర్ధన్, గర్రెపల్లి శ్రీను, బాదం విజయ్, నాగమల్ల రమేష్, చకిలం కృష్ణమూర్తి, సింగిరికొండ రజిని మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## చేతిపంపును సద్వినియోగం చేసుకోవాలి

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

గ్రామస్తులు చేతి పంపును సద్వినియోగం చేసుకోవాలని ఈర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఎల్లయగూడెం గ్రామంలో హైదరాబాద్‌కు చెందిన చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి బోరు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, ఆకుల అశోక్, శ్రీకాంత్, శివ, సర్పంచ్ మంద జయ, జనార్ధన్, విజయకుమార్, సతీష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# దొంగల ముఠా.. పోలీస్‌ల వేట

- వారం రోజులుగా దొంగల సంచారం - వరుసుగా దొంగతనాలు
- గ్రామాల్లో పని చేయని సీసీ కెమెరాలు - భయాందోళనకు గురవుతున్న ప్రజలు
- గ్రామాల్లో రక్షక దళాల ఏర్పాటుకు చర్యలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు
- ప్రత్యేక బృందాలతో దొంగల కోసం గాలింపు







**కోనరావుపేట,ప్రభాతవార్త:** వరుసగా దొంగతనాలు చేసుకుంటూ సంచరిస్తున్న ముఠా సభ్యులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గ్రామాల్లో చివర నివాసం ఉంటున్న ఇండ్లను, తాళాలు వేసిన వాటినే టార్గెట్‌గా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న ముఠాతో ప్రజలకు కంటి మీదు కునుకులేకుండా పోయింది. ప్రతి రోజు మండలంలో ఏదో గ్రామంలో దొంగతానికి పాల్పడుతూ పోలీస్‌లకు సవాలుగా మారారు. దొంగలను పట్టుకునేందుకు పోలీసులు విశ్వప్రయత్నం చేస్తున్నప్పటికి, వారికి చిక్కకుండా దొంగతనాలను యధేచ్ఛగా చేస్తున్నారు. దొంగల ముఠాను పట్టుకునేందుకు పోలీస్‌లు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మరి గాలింపు చర్యలు చేపట్టారు. దొంగలు సైతం సీసీ కెమెరాలకు దొరకకుండా ముసుగులు ధరించడంతో పాటు,ఫ్రింగర్‌ప్రింట్స్ లభించకుండా చేతులకు గ్లౌజ్‌లు వేసుకోని దొంగతనాలకు పాల్పడడం విశేషం. దీంతో పోలీస్‌లకు ఎలాంటి క్లూ లభించకపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే కోనరావుపేట మండలంలో వరుసగా మూడు రోజులుగా ఆయా గ్రామాల్లో దొంగతనాలు చేశారు. ఈ ఘటనంలో విలువైనా బంగారు అభరణాలు, వెండి నగదును సైతం ఎత్తుకెళ్లారు. గత కొద్ది రోజులుగా గ్రామాల్లో అనుమానితులు సంచారిస్తున్నారని, కొత్త వ్యక్తులు వాహనాల్లో గ్రామాలకు రావడం, వారు ఎవరూ, ఎక్కడి నుంచి వస్తున్నారో, ఎక్కడికి వెళ్లుతున్నారో ప్రజలకు అర్థం కాకపోవడం, ఈ దొంగతనాలు జరగడంతో భయాందోళనలో ఉన్నారు.ఇప్పటికే కొన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు పని చేయకపోవడం, మరికొన్ని గ్రామాల్లో పని చేసే సీసీ కెమెరాలకు చిక్కకుండా దొంగలు జాగ్రత్తలు పడ్డారు. కానీ మర్తన్‌పేట గ్రామంలో ఉన్న సీసీ కెమెరాకు ముసుగులు, చేతులకు గ్లౌజ్‌లు వేసుకోని, చేతిలో ఆయుధాలు పట్టుకొని ఇద్దరు సభ్యులు సంచరిస్తున్న ముఠా చిక్కింది. వాటి ఆధారంగా దొంగల ముఠాను పట్టుకునే పనిలో పోలీసులు ఉన్నారు. అంతకు ముందు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండేలా ఎస్సై అంజనేయులు నేతృత్వంలో అవగహన కల్పించేలా పనిలో పడ్డారు. గ్రామాల్లో రక్షక దళాలు ఏర్పాటు చేయడంతో పాటు యువకులను చైతన్యం చేసి, రాత్రి వేళల్లో గస్తీ తిరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి పూట గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు సంచరిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా ఇతర గ్రామాలకు వెళ్లె సమయంలో ఇంట్లో విలువైనా వస్తువులు, నగదును భద్రపరచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే పక్కంటి వారికి సమాచారం ఇవ్వడంతో పాటు పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్‌లు సూచిస్తున్నారు. ఎందుకంటే ఆ ప్రాంతంలో పోలీసులు రాత్రి పూట పెట్రోలింగ్ చేపట్డడం జరుగుతుంది.

**మంకీ క్యాప్‌లు ధరించి దొంగతనాలు..** ఇటీవలంలో మండలంలో వరుసుగా జరుగుతున్న దొంగతనాలు ముసుగులు ధరించి, దొంగతనాలకు పాల్పడుతున్నారు. మంగళ్లపల్లిలో మూత్ర విసర్జనకు వెళ్లుతున్న మహిళల పై ఇద్దరు మంకీ క్యాప్‌లు ధరించిన దొంగతలు మెడలో పుస్తెలతాడుతో పాటు చెవుల కమ్మలు ఎత్తుకెళ్లారు. అక్కడి నుంచి మర్తన్‌పేట గ్రామంలో సైతం ఇద్దరు యువకులు మంకీ క్యాప్‌లు ధరించి, చేతులకు గ్లౌజ్‌లు ధరించి, మూడు ఇండ్లలో దొంగతనం చేసి, విలువైనా బంగారం, వెండి, నగదును ఎత్తుకెళ్లారు. నిమ్మపల్లిలో సైతం రెండు ఇండ్లలో దొంగతనం ఈ ముఠా సభ్యులే చేసి ఉంటారనే అనుమానాలను పోలీసులు వ్యక్తం చేస్తున్నారు.

**నిద్రవస్థలో నిఘా నేత్రాలు...** గతంలో అన్ని గ్రామాల్లో పోలీస్‌లు స్వచ్ఛంద సంస్థలు, దాతల సహాయంతో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సీసీ కెమెరాల మానిటర్ ఏర్పాటు చేయగా, వాటిని పర్యవేక్షించాల్సిన వారు లేకపోవడంతో పని చేయకుండా పోయాయి. పంచాయతీ కార్యదర్శులకు వాటి నిర్వహణ బాధ్యత అప్పగిస్తే, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు సక్రమంగా పని చేసేవి. గ్రామాల్లో జరిగే దొంగతనాలను పోలీస్‌లు వెంటనే చేధించే ఆవకాశాలు మెండుగా ఉండేవి. కానీ వాటిని పట్టించుకునే వారే లేకపోవడంతో మండలంలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు చొరవ తీసుకోని, సీసీ కెమెరాల నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అప్పగించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.

**భయాందోళనలో ప్రజలు...** గ్రామాల్లో అనుమానితుల వ్యక్తులు,వాహనాల పై తిరగడం, వరుసగా దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల చిన్న పిల్లల కిడ్నాప్ సంఘటనలు, వాటికి సంబంధించిన వార్తలు వాట్సప్,ఫేస్‌బుక్‌లలో విస్తృతంగా చక్కర్లు కొట్టడంతో గ్రామాల్లో తల్లిదండ్రులు, ప్రజలు జంకుతున్నారు. పిల్లల్ని బయటకు పంపించేందుకు తల్లిదండ్రులు భయపడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా గ్రామాల్లో ఎవరైనా అనుమానంగా వ్యక్తులు సంచరిస్తే పోలీస్‌లకు సమాచారం అందించాల్సిన బాధ్యత అందరి పై ఉంది.

## పౌర హక్కుల సంఘం నేత కిడ్నాప్‌ను ఖండిస్తున్నాం

- ప్రభుత్వమే పోగుల రాజేశంను రక్షించాలి
- పొంతన లేని పోలీసుల సమాచారం

రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదవ కుమార స్వామి



**బుగ్గారం,ప్రభాతవార్త :** పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ కోశాధికారి పోగుల రాజేశం ను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేయడాన్ని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదవ కుమార్ స్వామి తదితరులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం,పోలీసులు స్పందించి పోగుల రాజేశంను కిడ్నాపర్ల నుండి రక్షించాలని కోరారు.జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన రాజేశంను తన ఇంట్లో నుండి 11 ఫిబ్రవరీ 2024 ఆదివారం ఉదయం 9 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు రెండు కార్లలో వచ్చి బలవంతంగా పోగుల రాజేశంను కొట్టి తీసుకెళ్లడం జరిగిందన్నారు.వెంట వెళ్లిన రాజేశం భార్య మల్లవ్వను సారంగాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకుపోతున్నామంటూ కొంత దూరం తీసుకుపోయిన తర్వాత కార్లో నుండి దింపివేసి వెళ్లిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రశ్నించే గొంతుకలుగా ఉన్న పౌర హక్కుల సంఘం కార్యకర్తలు,రచయితలు,జర్నలిస్టులు,మేధావులను బిజెపి కేంద్రంప్రభుత్వం,చత్తీష్‌ఘడ్ రాష్ట్రప్రభుత్వాలు అక్రమ అరెస్టులు, నిర్బందాలు, అక్రమ సోదాలు,చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణప్రభుత్వం వీటన్నిటిని ఆపివేయాలని డిమాండ్ చేశారు.పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదవ కుమారస్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యాక్షులు పుల్ల సుచరిత, ఉపాధ్యాక్షుడు నార వినోద్,సహాయ కార్యదర్శి గడ్డం సంజీవ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు కాడ రాజన్న,మోటపలుకుల వెంకట్,రాజేశం,భార్య పోగుల మల్లవ్వ, కొడుకు పోగుల శ్రీను తదితరులు ఉన్నారు.

## ముస్తాబాద్ మండలంలో పోలీసుల గస్తీ

- జిల్లాలో వరుస దొంగతనాల నేపథ్యంలో పోలీసుల పెట్రోలింగ్



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** జిల్లాలోని వివిధ మండలాల్లో జరుగుతున్న వరుస దొంగతనాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండలంలో ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు గస్తీ ముమ్మరం చేశారు. అర్ధరాత్రి మొదలు తెల్లవారుజాము వరకు ప్రతి గ్రామంలో పోలీసులు సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శేఖర్ రెడ్డి విపిఓ, గ్రామ రక్షణ దళాలతో మాట్లాడారు. గ్రామంలో పురవీధుల్లో గ్రామ రక్షణ దళాలు గస్తీ చేపట్టాలని సూచించారు. ప్రతి రోజూ రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు గస్తీ చేపట్టాలని తెలిపారు. దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, పోలీసులు ఇచ్చే తగు సూచనలు, సలహాలను పాటించాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి ఎవరూ ఊళ్లకు వెళ్లవద్దని, ఒకవేళ ఊళ్లకు వెళితే పోలీసు వారికి గానీ, నమ్మకమున్న పక్కింటి వారికి గానీ సమాచారం అందించాలని, ఊళ్లకు వెళ్లే సమయంలో ఇంట్లో విలువైన ఆభరణాలు, నగదు ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో, లేక నమ్మకం ఉన్న వారికి అప్పగించి వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాల్ నర్సయ్య, పోలీస్ సిబ్బంది, గ్రామ పోలీసు అధికారులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ సమీపంలో భీష్మానగర్‌కు చెందిన కొండ్ర సాగర్ ఇటీవల వాగు నీటిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందగా, మృతుని కుటుంబానికి అతని ప్రాణ స్నేహితుడు బింగి నరేష్-మౌనిక దంపతులు రూ.4 లక్షలు 50 వేలు ఆర్థిక సాయం అందించారు.అలాగే దహన సంస్కారాలు ఇతర ఖర్చులకు రూ.40 వేలు కూడా ఇచ్చినారు.మిత్రుడు కొండ్ర సాగర్ మృతుని నరేష్ జీర్ణించుకోలేకపోయాడు.చలించి పోయిన నరేష్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.ఈ సందర్భంగా బింగి నరేష్-మౌనిక దంపతుల సహృదతయకు ఆరుమల్ల హరి (బోర్ వెల్) సూరజ్ శివశంకర్, తోపారపు రవి, ఆరుముళ్ల నారాయణ, తప్ప లక్ష్మినారాయణ,సిరికొండ గంగరాజం, తదితరులు అభినందించారు.

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ఆదివారం దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.నాయకులు మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ దేశానికి ఆదర్శప్రాయుడు,ఆయన దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,జిల్లాప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,జిల్లా కార్యదర్వి సింగం గంగాధర్,నరేందుల శ్రీనివాస్, ఒడ్డపెల్లి మురళీధర్,బాషెట్టి దుబ్బరాజం,బొందుకూరి శ్రీనివాస్, సిరిపురం గంగారాం, నాయిని సంజీవ్‌రావు, సంపత్‌రావు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అంజేత



**రామగిరి-ప్రభాతవార్త :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ప్రశాంత్ నగర్ కు చెందిన హనుమంతు సుబ్బారావు శనివారం రాత్రి స్వర్గస్తులయ్యారు.ఇట్టి విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సింగరేణి ఉద్యోగి రేండ్ల కుమారస్వామి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం అంతక్రియల కోసం సుబ్బారావు కుటుంబానికి ఐదువేలు ఆర్థిక సహాయం అందజేశారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండల ప్రజలు ఇటీవల కాలంలో జరుగుతున్న వరుస దొంగతనాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ముస్తాబాద్ ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటికి తాళం వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్‌గా చేసి దొంగలు చోరీలకు పాల్పడుతున్నారని, తీర్థయాత్రలు, విందులకు ఇంటిని వదిలి వెళ్లాల్సి వస్తే చుట్టూ పక్కల వారికి తెలపడం, పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇంటిలో నగదు, విలువైన ఆభరణాలు ఉంచకుండా చూసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో పిల్లలను ఎత్తుకు వెళ్తున్న గ్యాంగ్ అంటూ వస్తున్న వధంతులను నమ్మవద్దని పేర్కొన్నారు.

# కోరుట్ల వార్త

## అయ్యప్ప ఆలయ అధ్యక్షుని ఎన్నికలు

### ఆలయ అధ్యక్షునిగా అంబటి శ్రీనివాస్ ఘనవిజయం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో ఆలయ అధ్యక్ష పదవికి ఆదివారం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అంబటి శ్రీనివాస్, దగ్గుల నర్సయ్యలు అధ్యక్ష పదవికి పోటీ చేయగా అంబటి శ్రీనివాస్ దగ్గుల నర్సయ్యపై ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 1289ఓట్లుండగా, 826ఓట్లతో 64శాతం ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో అంబటి శ్రీనివాస్‌కు 606ఓట్లు రాగా, దగ్గుల నర్సయ్యకు 220ఓట్లు వచ్చాయి. దగ్గుల నర్సయ్యపై అంబటి శ్రీనివాస్ 386ఓట్లతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు పోతని ప్రవీణ్‌కుమార్, ఆకుల రాజేష్‌లు తెలిపారు. అనంతరం అధ్యక్ష నియామకపత్రాన్ని అందజేశారు.

## ఘనంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణ ఆర్యవైశ్య సంఘం, కోరుట్ల మాజీ అధ్యక్షుల ఫోరం ఆధ్వర్యంలో స్థానిక వాసవీ కన్యాకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుండి అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, వాసవీ వాహనం, సామూహిక వాసవీ చరిత్ర పారాయణం, సామూహిక కుంకుమార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో సుమారు 5వందల మంది ఆర్యవైశ్యలు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘ మాజీ అ ధ్యక్షుడు చింత వెంకట్రాములు, నీలి కాశీనాథం, కొత్త సురేష్, కోటగిరి ప్రసాద్, కొత్త సత్యనారాయణ, మంచాల జగన్, అల్లాడి ప్రవీణ్, కొత్త సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## 5ఏళ్లలో కథలాపూర్ మండలానికి తెచ్చిన నిధులెన్నీ.?

కథలాపూర్, ప్రభాతవార్త

5ఏళ్లలో కథలాపూర్ మండలానికి ఎన్ని నిధులు తీసుకువచ్చారని ఎంపీ బండి సంజయ్‌ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ప్రశ్నించారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడానికి ప్రజాహిత యాత్ర పేరుతో ఎంపీ సంజయ్‌కు బయలుదేరారన్నారు. దేశం కోసం, ధర్మంకోసం ప్రజలను, యువకులను రెచ్చగొట్టి ఓట్ల కోసం యాత్రలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. జడ్ ్పటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, లింబాద్రి, వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్, తిరుపతి, మహేందర్, జనార్ధన్, శేఖర్‌రెడ్డి, ప్రతాప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సంఘం తెలంగాణ గీత కార్మికుల సంఘం

నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సంఘం తెలంగాణ గీత కార్మికుల సంఘం అని వృత్తి సంఘాల జిల్లా నిర్మాణ బాధ్యులు పంజాల రమేష్, బైరి తిరుపతి గౌడ్ వరంగల్ జిల్లా కార్యదర్శి అన్నారు.ఆదివారం నర్సంపేట ద్వారకపేట రోడ్డు గీత కార్మికుల మండపం వద్ద క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కార్మికులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం ప్రథమంగా పార్లమెంట్లో ఎంపీ ధర్మ భిక్షం గౌడ్ మాట్లాడి గీత కార్మిక సంఘం అలాంటి మహానుభావుల పోరాట స్ఫూర్తితో రానున్న రోజుల్లో గీత కార్మికులకు 5వేల పెన్షన్ ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడిన కార్మికునికి అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం ప్రవేశపెట్టి అన్ని సంక్షేమ పథకాలు గీత కార్మికులకు అందేవిధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దమనుషులు పాలకుర్తి కృష్ణ గౌడ్, గాదగోని శంకర్ గౌడ్, రవి గౌడ్, వెంకటేష్ గౌడ్, సాంబయ్య గౌడ్, వృత్తి సంఘాల నాయకులు గోవర్ధన్, మియాపురం పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కళ్యాణమండపంలో అగ్నిగుండ ప్రవేశం

నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మాఘ శుద్ధ విదియ వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారుతో 102 గోత్రవైశ్యులు అగ్ని గుండ ప్రవేశం చేసుకొని ఆత్మ సమర్పణ చేసినారు.కావున ప్రతి మాఘ శుద్ధ విదియ రోజు శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం నిర్వహిస్తారు.అందులో భాగంగా నర్సంపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆదివారం పవిత్ర నది జల కలశములతో శ్రీ శివాంజనేయ స్వామి గుడి వద్ద నుండి ఊరేగింపుగా అమ్మవారి గుడికి వచ్చి 108 అష్టోత్తర గట గోక్షిర అభిషేకము నిర్వహించారు.అనంతరం వాసవి హోమము నిర్వహించారు.సాయంత్రం సామూహిక లలిత సహస్రనామ పారాయణంతో ఈ కార్యక్రమం ముగిస్తుంది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు అంచురు కృష్ణమూర్తి, పిన్నా రామనాథం, శింగిరికొండ మాధవశంకర్, వంగేటి గోవర్ధన్, గర్రెపల్లి శ్రీను, బాదం విజయ్, నాగమల్ల రమేష్, చకిలం కృష్ణమూర్తి, సింగిరికొండ రజిని మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## చేతిపంపును సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

గ్రామస్తులు చేతి పంపును సద్వినియోగం చేసుకోవాలని ఈర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఎల్లయగూడెం గ్రామంలో హైదరాబాద్‌కు చెందిన చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి బోరు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, ఆకుల అశోక్, శ్రీకాంత్, శివ, సర్పంచ్ మంద జయ, జనార్ధన్, విజయకుమార్, సతీష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పోచమ్మ తల్లికి చలి బోనాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని ఆయా గ్రామాల్లో పోచమ్మ తల్లికి చలి బోనాలు సమర్పించారు.ఈ మేరకు మాగం అమావస్య మరుసటి రోజన అడపడుచులు భక్తి శ్రద్ధలతో రాత్రి అమ్మవారి నైవేద్యం వండి పోద్దున పోచ్చమ్మ అలయని చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పింస్తారు. ఆయురాగ్యాలు,సఖ సంతోషలతో చల్లగా ఉండాలని అమ్మవారి వేడుకుంటారు. ఈకార్యక్రమంలో మహిళలు,పిల్లలు,పాల్గొన్నారు.

## కేపీఎల్-4 ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని నీలిస్ గ్రౌండ్‌లో కేపీఎల్ సీజన్ -4 ఆదివారం ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, ప్రముఖ న్యాయవాది బోయిని సత్యనారాయణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, నాయకులు నీలి శ్రీనివాస్, నయీం,. రఫీ, అన్వర్, ఆర్గనైజర్స్ మొయిజ్, షబ్బీర్, కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ ఎంఎ.బారీ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో రాజశ్యామల సమేథ చండీ హోమం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్రిశక్తి మాత దేవాలయంలో ఆదివారం రాజశ్యామల నవరాత్రి ఉత్సవ సందర్భంగా ఆలయంలో సామూహిక రాజశ్యామల సమేత చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో సుమారు 50మంది జంటలు పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అ ధ్యక్షుడు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, సభ్యులు విజయ్, కార్తీక్, ఆలయ అధ్యక్షుడు పాలెపు శివ, రోహిత్ పాండే తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :

నిరుపేద లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఆదివారం అర్హులైన 50 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు. ప్రజలను ఇచ్చిన 6 గ్యారంటీ పథకా లను అమలు చేయడం జరుగు తుందని అన్నారు. అంతకుముందు ధర్మపురి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తీశారా ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వ ర్యంలో ప్రభుత్వ ఉపాధ్యా యులు ఏర్పాటు చేసుకున్న సమా వేశంలో లక్ష్మణ్ కుమార్ హాజరై ప్రభుత్వ పాఠ శాలల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్



సంగి సత్తమ్మ, జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# విద్యార్థుల ప్రాథమిక దశ ఉన్నతమైనది

### ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేంధర్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

విద్యార్థులు ప్రాథమిక దశ నుండే విజయాల పట్ల ఆతృత ప్రదర్శించాలని, సమాజానికి చేయూత నివ్వాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేంధర్‌రెడ్డి జగిత్యాలలోని ఒక ప్రైవేట్ వేడుకలు మందిరంలో వార్విల్ పేరుతో నిర్వహించినటువంటి వీడ్కోలు సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరై సంప్రదా యబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి సరస్వతి దేవికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ ఉన్నతమై నదని అన్నారు. ఎటువంటి ఒత్తిడి



లేకుండా ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు అద్భుతంగా రాసి సంచనల విజ యాలను నమోదు చేయాలని ఆకాం క్షించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించి నటువంటి ఓ మై ఫ్రెండ్ గుణ మామిడి కొమ్మమీద నాటికలు, పలువురు విద్యా ర్థులు అలా పెంచిన స్నేహమేరా జీవితం స్నేహమే రాలోకం, వచ్చిందమ్మా వచ్చింది విజయం వచ్చింది గేయాలు ఆలోచింపజేశాయి. అధ్యా పకులకు విద్యార్థులు పలు వినోద భరితమైన కార్యక్రమాలను నిర్వ హించి తీరు అత్యంత ఆకర్షణీ యంగా నిలిచింది కళాశాల జీవితంలో చక్కటి విద్య, సహాయక సహ కారాలు అందించినందుకు డాక్టర్ వి. నరేంధర్‌రెడ్డిని విద్యార్థులు ఘనంగా సన్మానించి గురుభక్తిని చాటారు. తోటి అధ్యాపకులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్, అధ్యాపకులు,



విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ లెక్చరర్ ఫోరం 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ఆవరణలో జరిగిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పోకల నాగయ్య ముఖ్య అతిథిగా హాజరై నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పోకాల నాగయ్య మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి అధ్యాపకుల సమస్యలపై పోరాడిన ఏకైక సంఘం టిఎల్ఎఫ్ మాత్రమే అని భవిష్యత్తులో కూడా అధ్యాపకుల సమస్యలపై పోరాడుతుందని తెలిపారు. జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎండి గపూర్ మాట్లాడుతూ అధ్యాపకులు ఐక్యమత్యంగా ఉంటూ, మరిన్ని సమస్యలపై పోరాడి మన హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సత్యనారాయణ రాజు, జిల్లా కార్యదర్శి ఎస్. రమేష్, ఎర్రం శ్రీనివాస్, కె. అనిల్, వి. బ్రహ్మం, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ విష్ణు చరిత్ర పారాయణ యజ్ఞం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాల చింతకుంట చెరువు సమీపంలోని శ్రీ సూర్య నారాయణ ధనలక్ష్మి సహిత శ్రీ ధన్వంతరి దేవాలయంలో గత వారం రోజులుగా జరిగిన శ్రీ విష్ణు చరిత్ర పారాయణ యజ్ఞం ఆదివారం ముగిసింది. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అర్చకులు చిలుక ముక్కు నాగరాజుశర్మ, ఆలయ నిర్వాహకులు డా. రాజన్న, పాల్తేపు శంకర్, గట్టు రాజేంధర్, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, డా. ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ఆదివారం రోజున కొత్తపేట స్టేజి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. అక్కడి స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం భోగ లచ్చయ్య నడుచుకుంటూ వెళ్తున్నాడు ఈ క్రమంలో అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలు కాగా స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం.

## చిన్నారి గుండెకు ఎమ్మెల్యే చేయూత

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన చలివేరి నరేష్ శరణ్య అనే దంపతులకు చెందిన నాలుగు నెలల పాప పుట్టుకతోనే గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. ఈ క్రమంలో పాపను హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకువెళ్లగా డాక్టర్లు పరిశీలించి సుమారు 8 లక్షల రూపాయల వరకు ఖర్చవుతుంది అని తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ దాత సహకారం కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం వారి ఇంటికి వెళ్లి పాప తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి తనవంతుగా లక్ష రూపాయలు అందిస్తా అని హామి ఇచ్చి ఆసుపత్రి ఖర్చు అయ్యే మిగితా డబ్బులు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చలివేరి నారాయణగౌడ్, గుడి మల్లికార్జున్‌రెడ్డి, పిడుగు ప్రభాకర్‌రెడ్డి, గడ్డం జీవన్‌రెడ్డి, జమలపురి రాజేశ్వరి, ముత్యం శంకర్, జితేంధర్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అధ్యక్షునిగా కమర్తపు మురళీ ప్రమాణ స్వీకారం

### శుభాకాంక్షలు తెలిపిన పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్

పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని పద్మశాలి భవన్‌లో తెలంగాణ పద్మశాలి సంఘం అఖిల భారత పద్మశాలి అనుబంధ రాష్ట్ర అధ్యక్షులుగా కమర్తపు మురళీ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి లయన్, పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డా. ఆడెపు రవీందర్ రాష్ట్ర అధ్యక్షునికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్. జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, మార్గం ఎల్లయ్య పాల్గొన్నారు. అనంతరం అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగంట్ల స్వామిని కలిసి పద్మశాలి సంఘం శాశ్వత సభ్యత్వం గురించి చర్చించారు.

## ఆర్టీసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రభాతవార్త-కరీమాబాద్:

నూతన బస్సుల ప్రారంభోత్సవ సందర్భంలో ఆదివారం ముఖ్యమంత్రి ఆర్టీసీ కార్మికుల ప్రధాన సమస్యలను పరిష్కరిస్తారని కార్మికులందరూ అలాగే యూనియన్లుగా మనమందరం ఆశించామని తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈ. అశ్వత్థామ రెడ్డి అన్నారు. కాని దురదృష్టవశాత్తు అధికారులు ముఖ్యమంత్రికి తప్పుడు సమాచారం ఇచ్చి కార్మికుల ఆశలపై నీళ్లు చల్లి ప్రధాన అంశాలైన విలీన ప్రక్రియ, పిఆర్సి, ఆర్టీసీకి రావలసిన బకాయిలు, యూనియన్ల పునరుద్ధరణ, ఉద్యోగ భద్రత లాంటి ముఖ్యమైన అంశాలపై ఎలాంటి పరిష్కారం చూపకుండా కేవలం కంటి తుడుపు చర్యగా బాండ్ల డబ్బులు అనౌన్స్ చేయడం జరిగింది. ఆర్టీసీ యూనియన్లుగా మనమందరం దీనిని తీవ్రంగా ఖండిస్తూ భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించేందుకై అన్ని యూనియన్ల నాయకులు(జనరల్ సెక్రటరీ అండ్ ప్రెసిడెంట్‌లు) తేదీ ఫిబ్రవరి 13, 2024 రోజున ఉదయం 11గంటలకి మా తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆఫీస్‌లో సమావేశం నిర్వహిస్తునామని అన్నారు. కావున ఈ సమావేశమునకు దయచేసి యూనియన్‌కి ఇద్దరు చొప్పున హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఆర్యవైశ్యుల కుల దేవత వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ

ఎండపల్లి,ప్రభాతవార్త :

రాజారాం పల్లిలో వాసవి మాతకి నివాళులర్పించిన ఆర్యవైశ్య నాయకులు. ఆర్యవైశ్యుల కుల దేవత, వాసవి కళ్యాణ పరమేశ్వరి ఆత్మార్పణ దినో త్సవం పురస్కరించుకొని వాసవి మాత చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాయించి సదాశివ్ లడ్డు రవి, కిరణ్, గట్టు ఇరుకుల్ల సంతోష్, పాల్గొన్నారు. తదనంతరం పండ్లు స్వీట్లు పాదాచార్లకు ప్రయాణికులకు పంపిణీ చేయడం జరిగింది.



# మూడవవిడత ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు

**-పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించిన డీఐఈవో**

*జనగామ టౌన్, ఫిబ్రవరి11 (ప్రభాతవార్త) :*

జనగామ జిల్లాలో మూడవవిడత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు మొదటి రోజైన ఆదివారం ప్రారంభమైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో నిర్వ హించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో ఆదివారం నుంచి మూడవ విడత ఫిబ్రవరి 11నుంచి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా, విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే జనరల్ పరీక్షకు 355మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 345మంది విద్యార్థులు హాజరు కాగా, 10మంది విద్యార్థులు గైర్హాజర య్యారు. అదేవిధంగా ఒకేష నల్‌కు పరీక్షలకు మొత్తం విద్యార్థులు 453మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 394 మంది విద్యార్థులు హాజరుకాగా, 59మంది విద్యార్థులు గైర్హాజరై నట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరిగే పరీక్షలకు జనరల్ పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థులు 199మంది కాగా, 196మంది విద్యార్థులు హాజరు కాగా ముగ్గురు విద్యార్థులు గైర్హాజర య్యారు. ఒకేషనల్ పరీక్షకు 326 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 295మంది హాజరు కాగా, 31మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఈసందర్భంగా పరీక్షలు నిర్వహించిన కేంద్రాలను డీఐఈవో బైరి శ్రీనివాస్‌తోపాటు డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు జఫర్‌గఢ్‌లోని మోడల్ జూనియర్ కాలేజీతో పాటు ప్రభుత్వ జూనియర్ కాలేజ్, టీఎస్‌డబ్ల్యూ ఆర్‌జేసీ జఫర్‌గఢ్ కళాశాలలను వారు సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు.



# కరాటే ఆత్మ స్థైర్యాన్నిస్తుంది

**విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి: మంత్రి సీతక్క**

*ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):*

కరాటే ఆత్మ స్థైర్యాన్ని ఇస్తుందని, విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ్య (సీతక్క) అన్నారు. స్థానిక



ఐటిడిఏ గిరిజన భవన్‌లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆరవ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలకు ముఖ్య అతిథిగా ఐటిడిఏ పీవో అంకిత్‌తో కలిసి ఆది వారం హాజరైనారు. ఈ సందర్భంగా కరాటే చాంపియన్‌షిప్ (ఓవరాల్)గా శ్రీరామ్ నాయక్, 14



సంవత్సరాల బాలుర విభాగంలో ఏటూర్ నాగారానికి చెందిన ధనుష్, 12 సంవత్సరాల బాలికల విభాగంలో వరంగల్‌కు చెందిన మేఘనలు విజేతలుగా నిలవగా, గెలుపొందిన వారికి బహుమతులను మంత్రి సీతక్క చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే ఛాంపియన్ షిప్ రాష్ట్ర మరియు ములుగు జిల్లా అధ్యక్షులు ఊరుగొండ చంద్రశేఖర్, పాయం సురేష్, కూరాకుల సమ్మయ్య, వివిధ జిల్లాల కరాటే మాస్టర్లు ,600 మంది క్రీడా కారులు పాల్గొన్నారు.

# ప్రమాదమని తెలిసినా ఆగని ప్రయాణాలు

*కేసముద్రం, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త)*

ప్రమాదమని తెలిసినా ఓవర్‌లోడ్ ప్రయాణాలు ఆగడం లేదు. కేసులు పెడతామని అధికారులు హెచ్చరించినా పట్టించుకునే పరిస్థితి లేదు. ప్రతి నిత్యం కూలీ పనులకు వెళ్లే వ్యవసాయ కూలీలు లెక్కకు మించి ఆటోలలో ఎక్కి ప్రయాణిస్తున్నారు. చేతినిండా పని దొరికినప్పుడే నాలుగు రాళ్లు సంపాదించుకోవాలన్న ఆశతో కూలీల పడుతున్న తాపత్రయం ఈ ప్రయాణ దృశ్యాలను చూస్తే అర్థమవుతుంది. ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని తెలిసినా వారు ప్రమాదకర ప్రయాణాలు చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా కేసముద్రం ప్రాంతంలో మిర్చి తోటలతో పాటు ఇతర పనులకు వెళ్లే కూలీలు ఆటోల్లో కిక్కిరిసి ప్రయాణిస్తున్నారు. గతంలో ఇలాంటి ప్రయాణాలు చేస్తున్న క్రమంలో ప్రమాదాలు జరిగి కూలీలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలున్నాయి. మిర్చి తోటలు ఏరేందుకు గ్రామాల నుండి ట్రాక్టర్లు, ట్రాలీ ఆటోలు, ఆటోలలో కూలీలు దూర ప్రాంతాలకు తరలి వెళుతున్నారు. పరిమితికి మించి కూలీలను ఎక్కించు కొని వెళుతున్న ఆటో వాలాలకు పోలీసుల జరి మానాలు విధించడంతో పాటు హెచ్చరికలు చేసిన ప్పటికీ వారు తమ వ్యావ కాన్ని ఆపడంలేదు. ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలను నిరోధించా లంటే గ్రామాలలో ఎక్కడికక్కడ అధికారుల కట్టడి చేస్తూ ప్రయోజనం కనిపించ వచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# ఎల్కతుర్తిలో బెల్టు షాపులు ఫుల్

**-మద్యం మత్తులో యువత**

**-వైన్ షాపులో నిబంధనాలు భేఖాతర్**

**-మత్తు వీడని సంబంధిత అధికారులు**

*ఎల్కతుర్తి (ప్రభాతవార్త):*

మండలంలో వివిధ గ్రామాలలో బెల్ట్ షాపుల దందా రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. మండలంలో 19 గ్రామపంచాయతీలు ఉండగా ఒక్కొక్క గ్రామంలో 10 నుండి 20 బెల్ట్ షాపులు ఉండడం గమనార్హం. ఈ యొక్క బెల్ట్ షాపులపై ఒక్కొక్క మద్యం సీసపై రూ.50 నుండి రూ.60 వరకు బెల్ట్ షాప్ యాజమానులు వసూలు చేస్తున్నప్పటికీ వైన్ షాపు యజమానులు సిండికేట్‌గా ఏర్పాటు చేసి ప్రజలపై పెనుబారం మోపి యువతను మత్తులోకి దింపడమే కాకుండా మద్యం మత్తులో యువత కనిపిస్తూ గ్రామాల్లో ఏ టైంలో చూసిన బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా దొరుకుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాప్‌లపై నిషేధం ఉంచినప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ప్రజలు మండి పడుతున్నారు. మండల కేంద్రంలో ఉన్న రెండు వైన్ షాపుల్లో పర్మనెంట్ రూంలో ఎక్కడపడితే అక్కడనే తినుబండరాలు పడేసిన వ్యర్థపదార్థాలు ఉండి ఈగలకు, దోమలకు నిలయంగా మారింది. అలాగే ఫుడ్ సెక్షన్‌లో ఆయిల్ పదార్థాలు, ఇతర తినుబండారాలు కనీస సౌకర్యాలు లేనందున రుచి వాసన లేక తిను పదార్థాలు కుళ్ళిన వాసనతో అమ్ముతున్నారని మందు ప్రియులు తెలియజేస్తున్నారు. వైన్ షాపులలో తిను బండరాలు తినడం వల్ల రోగాల పాలు అవ్వడమే తప్ప షాపులపై ఫుడ్ ఆఫీసర్లు గాని, సెక్షన్ అధికారులు గానీ పట్టించుకోక పోవడంపై సంబంధిత అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా తెలియడంతో రైతులు ప్రజలకు ఆర్థిక ప్రాణ నష్టాలకు గురైవున్నారని అన్నారు. సంబంధిత అధికారుల తక్షణమే వైన్ షాపులపై బెల్ట్ షాపుల యజమానులపై చర్యలుతీసుకోవాలని ప్రజలు తెలియజేస్తున్నారు.

# పౌర హక్కుల దినోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలి

**-రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

*నల్లబెల్లి, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త)*



రెవెన్యూ అధికారులు తప్పనిసరిగా(సివిల్ రైట్స్‌డే) పౌర హక్కుల దినోత్సవం ప్రతినెల చివరి రోజు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికా రులను ఆదేశించారు.గత కొంత కాలంగా సివిల రైట్స్ డే కార్యక్రమం నామమాత్రంగా జరగడం మరికొన్ని చోట్ల జరగక పోవడం పట్ల తెలంగాణ దళిత విద్యా వంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య వరంగల్ జిల్లా కలెక్టర్కు రాత పూర్వకంగా ఫిర్యాదు విన్నవించుకోవడంతో దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ రెవెన్యూ డివిజనల్ అధికారితో పాటు అన్ని మండల రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ ఆదేశాలు జారీ చేయడంతో బట్టు సాంబయ్యతో పాటు పలువురు విద్యావేత్తలు, మేధావులు కలెక్టర్కు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు హర్షం వ్యక్తం చేశారు.

# ఈవీఎంల ఎఫ్‌ఎల్‌సీ ప్రక్రియ పరిశీలన

**-ఈసీఐఎల్ ఇంజనీర్లకు పలు సూచనలు**

**-కలెక్టర్ ప్రావీణ్య, కేంద్ర ఎఫ్‌ఎల్‌సీ పరిశీలకులు తిలైవెల్**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త) :*



ఎఫ్‌ఎల్‌సీ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని పాండిచేరి రాష్ట్ర ఎఫ్‌ఎల్‌సీ నోడల్ అధికారి, ఎఫ్‌ఎల్‌సీ జిల్లా పరిశీలకులు తిలైవెల్.బి అన్నారు. ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎంల గోదాముల వద్ద కొనసాగుతున్న ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియను పరిశీలించారు. ఈసంద ర్భంగా ఈవీఎంల ఎఫ్‌ఎల్‌సీ ప్రక్రియ గురించి ఆయన ఆర్డీవో, అధికా రులను అడిగి తెలుసుకుని కొనసా గుతున్న ఎఫ్‌ఎల్‌సీ ప్రక్రియను తిలైవెల్.బి పరిశీలించారు. ప్రతీ ఎఫ్‌ఎల్‌సీ ని క్షుణ్ణంగా పరిశీ లించాలని ఈసీఐఎల్ ఇంజనీర్లకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర, ఎన్నికల పర్యవేక్షకులు రమేష్, నాయబ్ తహసీల్దార్లు హనీఫ్, రంజిత్, రాజకీయ పార్టీల ప్రతినిధులు అనిల్‌కుమార్, రాజేష్, వసీం, ఈసీఐఎల్ ఇంజనీర్లు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రవీణ్‌కు మాజీమంత్రి పరామర్శ

*పెద్దవంగర,ఫిబ్రవరి11,(ప్రభాతవార్త*

మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ సోషల్‌మీడియా అధ్యక్షుడు పోతుగంటి ప్రవీణ్ అనారోగ్యంతో తొర్రూరులో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నాయకులు ఉన్నారు.



## వడ్డెర మహాసభకు తరలి వెళ్లిన జిల్లా వడ్డెర సంఘం నాయకులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :
వడ్డెర సంఘం సమస్యల పరిష్కారం చేయాలి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు సూర దేవరాజ్ అన్నారు. హైదరాబాద్ లో నిర్వహించే వడ్డెర



మహాసభకు జిల్లా వడ్డెర సంఘం నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ వడ్డెర్లను ఎస్టి జాబితాలో చేర్చాలని సభ ద్వారా ప్రభుత్వాని కోరడం జరుగుతుందని అన్నారు. వడ్డెర కుటుంబాల పిల్లలు పై చదువులకు ప్రభుత్వం ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అధ్యక్షుడు తిరుపతి, రాష్ట్ర నాయకులు పీట్ల వెంకటేశం, కొమ్ము రాజు, ఎల్లయ్య, దారంగుల ఎల్లయ్య, సల్లంగుల బాలకృష్ణ , రాములు, చందు, జలపతి, వెంకటి, మల్లేశం, మల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఛలో నల్గొండ సభను విజయవంతం చేయాలి

### - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నాయకత్వంలో నిర్వహిస్తున్న ఛలో నల్గొండ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కృష్ణా నది జలాలలో తెలంగాణ



హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 13న ఛలో నల్గొండ సభ చేపట్టడం జరిగిందని అన్నారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్ట్‌లను అవగాహన రాహిత్యంతో కేంద్ర ప్రభుత్వ కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ బోర్డుకు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించిందని అన్నారు. కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ అనాలోచిత వైఖరి నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో నల్గొండలో జరుగుతున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్యాక్స్ చైర్మన్‌లు బండి దేవదాసు, కోడూరు భాస్కర్, మాజీ జడ్పీటిసి కోడి అంతయ్య, సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, మాట్ల మధు, వలకొండ వేణుగోపాల్ రావు, మిరాల భాస్కర్ యాదవ్, ఏసిరెడ్డి రాంరెడ్డి, సిలివేరి నర్సయ్య, పడిగెల రాజు, ములిగె దుర్గాప్రసాద్, బండి దేవేందర్ యాదవ్, ముత్యం రెడ్డి చంటి యాదవ్, సిద్ధన్న, నక్క కొమురయ్య, నవీన్ రావు, మహేష్, ఎల్లయ్య, గుగ్గిల్ల ఆంజనేయులు, బాల్ రెడ్డి, వర్ప రాములు తదితరులున్నారు.

## ఆస్తుల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలి

### - సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
సింగరేణి ఆర్జీ 2 ఏరియా సెక్యూరిటీ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద సెక్యూరిటీ సిబ్బందితో ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ ఆదివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీ ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ సిబ్బంది తమకు కేటాయించిన పోస్టులలో అప్రమత్తంగా ఉండాలని, చెక్ పోస్టుల వద్ద కోల్ ట్రాన్స్‌పోర్టు, సిఎస్‌పిల వద్ద, ఓపెన్‌కాస్ట్ గనుల వద్ద సెక్యూరిటీ సిబ్బంది జాగ్రత్తగా లేకపోతే దాని ప్రభావం ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై పడే అవకాశం ఉంటుందని అన్నారు. సమావేశంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీరాజం, జూనియర్ ఇన్స్పెక్టర్ యాదగిరి, జమేదార్ మజీద్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులున్నారు.



## పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.
గత కొద్ది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్



ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. ఆర్జీ 2 జీఎం ఎల్‌వి. సూర్యనారాయణ సిఐటియు నాయకులు ఆదివారం కలిసి, కార్మికుల సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఓసిపి 3లోని సర్వే డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు రెస్ట్ రూమ్ సమస్య, ఇపి ఆపరేటర్ల గ్రేడ్ సమస్య, వకీలుపల్లి మైన్‌లో అండర్ గ్రౌండ్‌లో పని చేస్తున్న కార్మికులకు సర్ఫేస్‌లో ఖాళీలను భర్తీ కోసం ఫైనల్ లిస్ట్‌లో 200 మందికి తగ్గకుండా ఇవ్వాలని తదితర సమస్యలపై ఈ వినతి ద్వారా విన్నవించారు. కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు కుంట ప్రవీణ్, నాయకులు అజ్మీర కిషోర్, రామ్ సాగర్, నాగార్జున్, రాజేందర్, రాజేష్ నాయక్, వినయ్, నరసింహా, శ్రవణ్, మహేష్, కిషన్, సమునాయక్, మహేందర్, గణేష్ తదితరులున్నారు.

## జూలపల్లి ఆటో యూనియన్ నూతన కార్యవర్గము ఎన్నిక

జూలపల్లి, ప్రభాతవార్త :
జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఆటో యూనిఇయన్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులుగా గుంటి సదయ్య ,ఉపాధ్యక్షులు సిలివేరి రాజేశం, క్యాషియర్ నేరువట్ల మహేందర్ ,ప్రధాన కార్యదర్శి కుశి మహేష్, సలహాదారుడు ఎండి అజీజ్ ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## జూలపల్లి ఎస్సై బదిలీ

జూలపల్లి, ప్రభాతవార్త :
ఎలిగేడు మండలాలకు చెందిన జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ రామగుండం కమిషనరేట్ పరిధికి బదిలీ అయ్యారు. అలాగే పోత్కపల్లి ఎస్సై ఎన్. శ్రీధర్ జూలపల్లికి బదిలీ పై వచ్చారు.

## క్షతగాత్రుడికి పరామర్శ

పాలకుర్తి, ప్రభాత వార్త:
పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామానికి చెందిన నాగుల నారాయణ గత రెండు రోజుల క్రితం తాటిచెట్టు నుండి కల్లుగీసే పనిలో ఉండగా ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. కాగా ఆదివారం కేశోరం సిమెంట్ కర్మాగారం పర్మనెంట్ కార్మిక సంఘం అధ్యక్షులు భయపు మనోహర్ రెడ్డి నారాయణ పరామర్శించారు.



## బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుని పరామర్శ


పెద్దపల్లి, ప్రభాతవార్త.
గౌరెడ్డిపేట ఇటుక బట్టీలలో పని చేస్తున్న కార్మికులు అస్వస్థతకు గురై



పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వారిని బిఎస్‌పి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య ఆదివారం పరామర్శించారు. అక్కడి సమస్యల గురించి, వారిని అడిగి తెలుసుకున్నారు. డిఎంహెచ్ఓతో మాట్లాడి అలా అవడానికి కారణాలు అడుగగా, సాంపిల్స్ సేకరించామని డిఎంహెచ్ఓ తెలిపారు. ఆయన వెంట పెద్దపల్లి నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, సీనియర్ నాయకులు బొంకూరి సాగర్, బొంకూరి అన్వేష్, గాజుల సుజిత్ తదితరులున్నారు.

## ఓబిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్క రామస్వామి

పాలకుర్తి, ప్రభాత వార్త:
పాలకుర్తి మండలం కన్నాల మాజీ సర్పంచ్ పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు అయినటువంటి మల్క రామస్వామి ని శనివారం ఓబిసి



రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపిక చేశారు. శనివారం హైదరాబాద్ లో ఓబిసి ఆల్ ఇండియా పీపుల్స్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశంలో మల్క రామస్వామి ని రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపిక చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నుండి మల్క రామస్వామి పాలకుర్తి మండలంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. మాజీ సర్పంచ్‌గా పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా ఆయన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అందరికి సుపరిచితం. ఈ ప్రాంతంలో ఆయన బిసిల సంక్షేమం వారి హక్కుల కొరకు గత కొన్ని సంవత్సరాల నుండి శ్రమిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన ఓబిసి సమావేశంలో ఆలిండియా ఓబిసి నాయకులు మల్క రామస్వామిని తెలంగాణ ఓబిసి ఆల్ ఇండియా పీపుల్స్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గా ఎంపిక చేశారు. మల్క రామస్వామి ఒక స్వచ్ఛంధ సంస్థకు కూడా నాయకత్వం వహిస్తూ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మల్క రామస్వామి ఓబిసి రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపిక కావడం పట్ల పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంక్షేమ సంఘంతో పాటు పలు బిసి సంఘాలకు చెందిన నాయకులు ఆయనను అభినందిస్తున్నారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తుల సందడి....!!!

ఓదెల, ప్రభాత వార్త:
పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం జాతర దినం కావడంతో అలాగే మేడారం జాతర సమయం దగ్గర పడుతుండడంతో దూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయంలో శ్రీ మల్లిఖార్జున స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. శ్రీ మల్లిఖార్జున స్వామి ని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి అని ఆనాటి నుండి వస్తున్న భక్తుల నమ్మకం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు, పట్నాలు, పుట్టు వెంట్రుకలు, కోడెను కట్టుట, బోనాలు తదితర మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ఆలయ ఈవో బి. సదయ్య భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.



# ఆరు గ్యారెంటీల అమలుకు.. ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**

**- హుజురాబాద్ అభివృద్ధి అంత ప్రణవ్‌బాబే చూస్తాడు**

**- నియోజకవర్గానికి 50లక్షల నిధులు కేటాయిస్తున్న**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీగా పదవి బాధ్యతలు చేపట్టి తొలిసారిగా ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సింగాపూర్, హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలలో సూడిగాలిలా పర్యటించారు. మొదటిసారిగా వచ్చిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో, పుష్పగుచ్చాలు, గజమాలతో సన్మానించారు. అనంతరం హుజురాబాద్ పెట్రోల్ బంక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు ప్రజలతో ర్యాలీగా వచ్చిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఒడితల ప్రణవ్‌బాబులు హుజురాబాద్ అంబేద్కర్ విగ్రహానికి, జమ్మికుంటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అపరభద్రాద్రి ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చిన బల్మూరి వెంకట్, ఒడితల ప్రణవ్‌బాబులకు ఆలయ అర్చకులు ఘనంగా పుర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలిసారిగా వచ్చిన వెంకట్, ప్రణవ్‌బాబులను ఆలయ అధికారులు, పూజరులు ఘనంగా శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెలీ ్స బల్మూరి వెంకట్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా హుజురాబాద్ నియోజకవర్గానికి వచ్చానని, ఇంత గొప్పగా నన్ను ఆధారించిన నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో



కాంగ్రెస్ ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉందని, నియోజకవర్గంలోని అభివృద్ధి పనులన్నింటికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఒడితల ప్రణవ్‌బాబు దగ్గరుండి 108 గ్రామాల అభివృద్ధి పనులు సమీక్షిస్తాడని, మంచి, చెడులు ప్రజలకు అందుబాటులో ఉంటాడని, నియోజకవర్గానికి ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 50లక్షల రూపాయలను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. పెండింగ్‌లో ఉన్న దళితబంధు, రేషన్ కార్డుల రావడానికి కృషి చేస్తానని, ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హుజురాబాద్‌ను పివి జిల్లాగా ఏర్పాటు చేయడానికి తన వంతుగా కృషి చేస్తానని వెంకట్ తన వంతుగా తేల్చి చెప్పారు. ఇక నుండి అన్ని ఆయన ద్వారానే జరుగుతాయని, ఎవ్వరు కూడా నేరుగా నా దగ్గరకు హైద్రాబాద్‌కు రాకుడదని, స్థానికంగా ఏ విషయమైన ప్రణవ్‌బాబు దృష్టికి తీసుకెళ్లాలని, ప్రణవ్‌బాబుకు సొదరుడిగా నేను ఉన్నానంటూ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసి, కార్యకర్తల్లో,



నాయకుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఒడితల ప్రణవ్‌బాబు మాట్లాడుతూ రాజకీయాలలో గెలుపు, ఓటములు రెండు సమానమేనని, నేను ఓడిన.. నేను గెలిచిన నేను ప్రజల మధ్యన ఉండే.. ఒడితల రాజేశ్వర్‌రావు మనమడినని, ఆయన సేవగుణాలు అలవర్చుకున్నానని, ఎళ్లవేళలా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య.. ఏ గ్రామానికి వచ్చిన బాధ్యతగా స్వీకరించి, పరిష్కరిస్తానని, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు, పట్టణాలకు అర్హులైన లబ్దిదారులందరికి అందేలా కృషి చేస్తానని ప్రణవ్‌బాబు ప్రజలకు భరోసా కల్పించారు. అనంతరం వీణవంక మండలంలో జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆరుకాల వీరేశలింగం, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, గూడెపు సారంగపాణి, న్యాయవాది మొలుగూరి సదయ్య, సుంకరి రమేష్, మహ్మద్ సజ్జు, రంజీత్‌రెడ్డి, కె కిరణ్, సొల్లు బాబు, వేముల పుష్పలత, యండి ఖదీర్ హుస్సేన్, జమదగ్ని, రావుల రాజేష్, చంద్రశేఖర్, రాకేష్, పర్లపల్లి నాగరాజు, కుమార్, సన్నిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం దళితబంధు ఇస్తారా..? లేదో.. ప్రకటించాలి

**- మాజీ మంత్రి ఈటల**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ప్రభుత్వం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం 2021వ సంవత్సరంలో దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి.. పైలేట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రారంభించి, కేవలం ఇంత వరకు 80శాతం మందికి మాత్రమే పూర్తి స్థాయిలో నిధులు అందించిందని, అర్హులైన ఇంక 20శాతం మందికి సగం మాత్రమే నిధులు అందాయని, ఇంక అర్హులైన వందలాది మంది దళితులకు ఈ పథకం అందించవల్సి ఉందని, పైలేట్ ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో విజయవంతం కాంగ్రెస్ ప్రభుత్వం దళితబంధు ఇస్తుందా..? లేదా.. అన్న విషయం రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా ప్రకటించాలని మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ ఆదివారం డిమాండ్ చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఇంక వందలాది కుటుంబాలు, అర్హులైన దళితులు ఉన్నారని, వారికి తక్షణంగా దళితబంధు మంజూరు చేయాలని, అసంతృప్తిగా ఉన్న 20శాతం మందికి మిగతా సొమ్ము చెల్లించాలని ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల పరిధిలో అర్హులైన దళితులందరికి దళితబంధు పథకాన్ని అమలు చేయాలని వారి ఆర్థిక అభివృద్ధికి బాటలు వెయ్యాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావంతులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద నెలకు 4000 రూపాయలు ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిందని, రెండు రోజుల క్రితం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నిరుద్యోగులకు భృతి గురించి, దానికి సంబంధించిన నిధుల గురించి, బడ్జెట్‌లో ఎలాంటి స్పష్టత ఇవ వ్వలేదని ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీలో నిరుద్యోగ యవతి, యువకుల గురించి ఆప్రస్థావనే రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాకపోవడం విడ్డూరమన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే.. నిరుద్యోగ పక్షాన భారతీయ జనతా పార్టీ ప్రజాపోరాటాలు చేయక తప్పదని ఈటల రాజేందర్ హెచ్చరించారు. రాష్ట్ర బడ్జెట్‌పై మాజీ ఆర్థిక మంత్రి అయిన ఈటల రాజేందర్ సంచలనమైన వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటే దాదాపుగా 5లక్షల కోట్లకు పైగా బడ్జెట్ అయితేనే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. గతంలో 21వేల కోట్ల రూపాయలు కేటాయిస్తేనే రైతులకు ఇచ్చే రైతుబంధు పథకం సంపూర్ణంగా అమలు కాలేదన్న విషయాన్ని ఈటల రాజేందర్ గుర్తు చేసారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ రైతుబంధు కింద 19వేల కోట్లతో రైతులకు ఎలా న్యాయం చేస్తారని ఈటల రాజేందర్ ప్రశ్నించారు.



ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజలకు అందజేస్తానన్న ఆరు గ్యారెంటీ పథకాలను నూటికి నూరు సకాలంలో అర్హులైన వారికి అమలు చేస్తే.. నిజమైన లబ్దిదారులకు న్యాయం జరుగుతుందన్నారు. బయోస్కోప్‌తో సూక్ష్మ అన్వేషణ చేస్తే ప్రభుత్వం ప్రజలను మోసం చేసినట్లేనని ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులోనే అన్ని రంగాల వారికి అన్యాయం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు దారి మళ్లిస్తున్నాయని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని తూచతప్పకుండా అమలు చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు. కొద్ది రోజుల్లో దేశవ్యాప్తంగా జరగనున్న పార్లమెంట్ సాధారణ ఎన్నికలలో దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ మోది గాలి వీస్తుందని, మూడోసారి బిజెపి ప్రభుత్వం తిరిగి ప్రభుత్వం చేపట్టబోతున్నదని ఈటల రాజేందర్ తేగేసి చెప్పారు. రాష్ట్రంలో బిజెపికి 15 స్థానాలు వచ్చి తీరుతాయని, రాష్ట్ర ప్రజలంతా మోది పాలనకు బ్రహ్మరథం పడుతున్నారని ఈటల రాజేందర్ అన్నారు.

# ఆర్మీ రాజుకు అరుదైన గౌరవం

**- ఇండియన్ పవర్ ఐకాన్ అవార్డు సొంతం**

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం నర్సింగపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ అధికారి డాక్టర్ పెరుక రాజుకు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్‌లో దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పవర్ ఐకాన్ అవార్డును ఆదివారం అందుకున్నారు. ఆర్మీ రాజు వేలల్లో కవిత్వం, వందల్లో కథలు, అనువాదాలు చేశాడు. ఇంత వరకు 13 సాహితీ సంపుటాలు వెలువరించాడు. ఇంకా పలు సంపుటాలు పురుడు పోసుకోనున్నవి. ఇవన్నీ కూడా ఇంతకు ముందు పాఠకుల ఆదరణ పొందాయి. తెలుగుతోపాటు వివిధ బాషల్లో కవిగా, రచయితగా, అనువాదకుడిగా, గేయకుడిగా దేశమంతటా గుర్తింపు పొందిన పెరుక రాజు మైగిఫ్ట్ స్వచ్ఛంద సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. సాహిత్యానికి గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పవర్ ఐకాన్ 2024 అవార్డు రాజును వరించింది. 28 మద్రాస్ రెజిమెంట్‌కు చెందిన డాక్టర్ పెరుక రాజు దేశ రక్షణ శాఖ ఆర్మీ విభాగంలో జూనియర్ అధికారి హోదాలో ప్రస్తుతం పంజాబ్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతిష్టాత్మకమైన తన ఈ అవార్డును



పోరాటం చేసే సైనికులకు అంకితం చేశాడు. రాజు వర్ణనలతో కూడిన తన సుదీర్ఘ సాహితి ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు యువతను ఆలోచింపజేసింది. ఈ మధ్యే రాజు స్వర్ణ కంకణం, నంది పురస్కారం కూడా పొందాడు. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు జడ్జి మధుసూదన్, సినీ నిర్మాత డాక్టర్ చౌదరి, గురూజీ దైవజ్ఞ శర్మ, కళా పోషకులు రాజశేఖర్, కళా సాంస్కృతిక అధ్యక్షులు డాక్టర్ రంజిత్, కళాకారులు, మిస్ తెలంగాణ సుధా, కొరియో గ్రాఫర్ రాఘవ మాస్టర్, కళాకారులు, సాహితి వేత్తలు, విద్యార్థులు, యువకులు, మైగిఫ్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హరిహర ఆలయంలో

# అన్న పూజ అభిషేకాలు,ప్రత్యేక పూజలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో ఆదివారం ఉదయం 10 నుండి అన్న పూజ రుద్ర అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా హరిహారాయలంలోని కొత్తగా ఏర్పాటు చేసిన మహాశివుని పాన పట్టం,గణపతి స్వామి వారికి రామచంద్రస్వామి వారికి ఆంజనేయస్వామి వారికి మరక తోరణాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటు చేసిన పాన పట్టం,మరక తోరణాలకు ప్రత్యేక పూజలునిర్వహించి స్వామి అమ్మవార్ల అలంకరించారు.అనంతరం విచ్చేసిన భక్తులు మహాశివునికి స్వహస్తాలతో పంచామృతాభిషేకాలు నిర్వహించారు.విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సభాపతి తిధుల సూర్యనారాయణ శర్మ,బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు ఉమాకాంత్,శర్మ రాజగోపాల్‌శర్మ,ద్వారక ప్రసాద్,మేడిపల్లి శ్రీనివాస్‌శర్మ,వినయ్‌శర్మ,గుండి శ్రీధర్,గుండి శ్రీనివాస్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యగిరీంద్ర స్వామి జాతర పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



**శంకరపట్నం, ప్రభాత వార్త:** శంకరపట్నం మండల పరిధీలోని కొత్తగట్టు గుట్టపై గల శ్రీమత్స్యగిరీంద్ర స్వామి దేవస్థానంలో ఆదివారం పాలకవర్గ ప్రమాణ స్వీకారం జాతర పోస్టర్ ను మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.... శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి మత్స్యగిరీంద్రుడి రూపంలో మండలంలోని కొత్తగట్టు గుట్టపై వెలిశాడని, ప్రతి సంవత్సరం శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి బ్రహ్మోత్సవాలను ప్రభుత్వం, దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవంఛానీయ సంఘటనలు జరగకుండా వసతులు సమకూర్చాలని ఏవో కు, దేవాలయానికి నూతన ధర్మకర్తల మండలిని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం నియమించిందని, చైర్మన్‌గా గ్రామ మాజీ ఎంపిటిసి మల్లారెడ్డి కి ఎమ్మెల్యే తెలిపారు. చైర్మన్ ఉప్పుగళ్ళ మల్లారెడ్డి, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్ పాల్గొన్నారు.

# కన్నుల విందుగా సాగిన ఎక్స్ ప్లోరికా వార్షికోత్సవ వేడుకలు





**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని ఎక్స్ ప్లోరికా పాఠశాల 8వ వార్షికోత్సవ వేడుకలు పద్మనగర్‌లోని పారిమత హెరిటేజ్ పాఠశాలలో క్రియేటివిటీ డా స్ప్రైస్ ఆఫ్ ది లైఫ్ అనే పేరుతో ఘనంగా నిర్వహించారు. పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్‌రావు జ్యోతిప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద్‌రావు మాట్లాడుతూ.. ఈ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల, విద్యార్థులు సాధిస్తున్న నిరంతర అభివృద్ధికి తార్కాణం అని, ఎక్స్ ప్లోరికా పాఠశాల విద్యార్థులను నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలో ముందుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేశ్, ప్రాచీ, వినోదరావు, వియుఎం ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శర్మిష్ట బసు, సమన్వయకర్త బల్వీర్ కౌర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు ప్రారంభం





కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త: కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్, అల్ఫోర్స్ విద్యసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, కరాటే చీఫ్ ఇన్‌స్పెక్టర్ వసంత్‌కుమార్, ఇతర ప్రతినిధులతో కలిసి కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడామీ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడిన రాష్ట్ర స్థాయి ఛాంపినయన్షిప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ప్రారంభానికి ముందు వారు సాంప్రదాయబద్ధంగా జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడుతూ.. కరాటే క్రీడకు చాలా విశిష్టత ఉందని, క్రమశిక్షణకు నిర్వచనం అని తెలుపుతూ క్రీడలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసమే కలగడమే, రోగాల బారినుండి విముక్తి కలిగిస్తుందని చెప్పారు. ఎన్నో సంవత్సరాలు ఈ క్రీడను చాలా మంది సాధన చేస్తున్నారని, శారీరక సమస్యల నుండి దూరంగా ఉన్నారని చెప్పారు. విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని కలిగించడమే కాకుండా అందులో పాల్గొని ఘన విజయాల వైపు పయనించే విధంగా చేయూతనివ్వాలని సూచించారు. క్రీడ అనేది విద్యతో సమానమని, చాలా ప్రభావం చూపుతుందని చెప్పారు. కరాటేలో చాలా పద్ధతులు ఉంటాయని, వాటన్నింటిలో పట్టు సాధించినట్లయితే విజయం మనకు లభిస్తుందని చెప్పారు. అల్ఫోర్స్ విద్యసంస్థల్లో విద్యనభిస్తూన్న విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడల్లోను పై చేయి సాధించడం చాలా గొప్ప విషయామని కొనియాడారు. సుమారు 500 మందికి పైగా క్రీడాకారులు విచ్చేసారని వారు తెలిపారు. వివిధ విభాగాలకు పోటీలను నిర్వహించి బంగారు, రజతం, క్యాంసం పతకాలతో విజేతలను సత్కరించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమంకు అధిక నిధులు కేటాయించినందుకు హర్షం

## - సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** బడ్జెట్‌లో మైనార్టీల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించినందుకు ఇందిరా చౌక్ వద్ద నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అఖిల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోరుకుంటుందని, వద్య, వైద్యంతో పాటు గ్రామీణ పట్టణ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించారని అన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, బడ్జెట్ కేటాయింపులను బట్టి తెలుస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ నాయక్, ఎండి.చాంద్, అబ్దుల్ రెహమాన్, లయక్, ఖమ్రొద్దిన్, దన్నసింగ్, షబానా మహమ్మద్, జీడీ రమేష్, సిరాజొద్దిన్, బషీర్, బొబ్బిలి విక్టర్, ఫజల్, ఫిరోజ్, ముక్క భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** ఈ నెల 11వ తేదీన నల్గొండ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో చిగురుమామిడి మండల కేంద్రంలోని డార్విన్ స్కూల్‌లో చదువుచున్న విద్యార్థుల్లో బంగారు పతకాన్ని కరుణాకర్, వెండి పతకాన్ని అశ్విక్ సాధించగా విక్రమ్, నితేష్‌లు కాంస్యం పతకాలను సాధించినట్లు కరాటే మాస్టర్ బండారిపల్లి రమేష్ తెలిపారు. ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో పతకాలను సాధించిన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర జేకేప షోటోకాన్ కరాటే చీఫ్ రాపోలు సుదర్శన్ అభినందించి పతకాలను, సర్టిఫికేట్‌లను అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## శ్రీ మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలను

# ఘనంగా నిర్వహించాలి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** సోమవారం మాఘ శుద్ధ తదియను పురస్కరించుకుని శ్రీ మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, మన పద్మశాలి సనాతన ఋషి సంప్రదాయలను సంస్కృతిని శోభయాత్రలు, కార్యక్రమాలు నిర్వహించాలని శ్రీ మార్కండేయస్వామి మాలదారణ దీక్షలపరులకు, పద్మశాలి కులబంధువులకు అఖిల భారత శ్రీ మార్కండేయ స్వామి మాలధారణ దీక్షల సేవా సమితి మార్గ దర్శకులు, మాల దారణ దిక్షల గురుస్వామి పద్మకుల రత్న చిలుకనర్సప్ప పద్మశాలి తెలియజేశారు.

## నల్లగొండ భారీ బహిరంగ సభను

# విజయవంతం చేయాలి

- తెలంగాణ ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిలబడుతుంది
- కరీంనగర్ నియోజకవర్గం సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఆదివారం కరీంనగర్ ఎమ్మెల్యే నివాసంలో ఈనెల 13న నిర్వహించిన తలపెట్టిన ఛలో నల్గొండ భారీ బహిరంగ సభ నిర్వహణకు సంబంధించి కరీంనగర్ నియోజకవర్గం నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. కృష్ణా నదిపై తెలంగాణ ప్రాజెక్టులు, నీటి హక్కులను హరించేదిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర సంస్థ కేఆర్ఎంబికి అధికారులు అప్పగించడం ద్వారా జరగబోయే దుష్పరిణామాలను ఖండిస్తూ తెలంగాణ సమాజానికి వివరించేందుకు నల్లగొండ పట్టణంలో ఈనెల 13న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను అధినేత వారికి వివరించారు. కరీంనగర్ నియోజకవర్గం నుండి 2వేల మందిని తరలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో మేయర్ వై.సునీల్‌రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, పాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్, సాబీర్ పాషా, కార్పొరేటర్లు మాధవి జయశ్రీ, బండారి వేణు, అయిలందర్ యాదవ్, గందె మహేష్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం పొందిన స్టాఫ్‌నర్స్‌కు సన్మానం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** స్టాఫ్‌నర్స్‌గా ప్రభుత్వ ఉద్యోగం పొందిన గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ఎడబోయిన గౌతమిని ఆదివారం గ్రామస్థులు సన్మానించారు. ఉద్యోగం పొందిన గౌతమికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ గొర్రె బాలమణి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఆకునూరి రాజేందర్, నిమ్మల రమేష్‌గౌడ్, నర్సింహులు, కిషోర్, బండి రాజు, సుదర్శన్, ఎల్లయ్యలు పాల్గొన్నారు.



# మామిడాల పల్లిలో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో 12వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణానికి మాజీ సర్పంచ్ బండ సుజాత కిషన్ రెడ్డి తలంబ్రాలు తీసుకురాగా వేదపండితులు నమిలికొండ రమణాచార్యుల బృందం మంత్రోచ్ఛారణలతో పాటు డప్పు వాయిద్యాల మధ్య వివాహం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణంలో సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి రజిత పుల్లారెడ్డితో పాటు ఎల్ల లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, ఎస్‌వి మాడ శ్రీధర్ రెడ్డిలతో పాటు మాజీ ఎంపిటిసి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గ్రామ పెద్దలు, పండితులు వచ్చిన భక్తులు గ్రామ పెద్దలు, పండితులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామికి ఒడు బియ్యం మొక్కులు చెల్లించుకున్నారు.


# అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ఎగిత అశోక్, అంబాల ప్రభు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఈనెల 8 నుండి 11 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 5వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన మాస్టర్స్ క్రీడా పోటీలలో జమ్మికుంట పట్టణానికి చెందిన ఎగిత అశోక్ 45+ వయస్సు విభాగంలో పాల్గొని హైమర్‌త్రో లో మొదటి స్థానంలో బంగారు పతకం, జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్(ప్రభు) 45+ వయస్సు విభాగంలో పాల్గొని హైమర్ త్రో లో ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాలను ఆల్ ఇండియా మాస్టర్స్ స్పోర్ట్స్ సెక్రటరీ రామ్‌పాల్ శర్మ, తెలంగాణ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సెక్రటరీ ప్రభు కుమార్ ల చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. అదే విధంగా తైవాన్ దేశంలో జరిగే అంతర్జాతీయ మాస్టర్స్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ మాస్టర్స్ క్రీడా పోటీలకు ఎంపికైనా అంబాల ప్రభు, ఎగిత అశోక్ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వీరి ఎంపిక పట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు, కవులు, కళాకారులు, మేధావులు, ఉద్యోగ సంఘాల నాయకులు, సబ్బండ వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రానైట్ లోడ్ లారీ ఢీకొట్టిన ఘటనలో 30 గొర్రెలు మృతి

**- ఓవర్ లోడ్‌తో, మద్యం సేవించి నిర్లక్ష్య డ్రైవింగే కారణం**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన యాదవులు తమ పెంపక గొర్రెలను పొద్దంతా మేపుకొని సాయంత్రం ఇంటికి మందను తోలుకుని వచ్చే క్రమంలో ఎదురుగా వచ్చిన గ్రానైట్ ఓవర్‌లోడ్ లారీ డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుకుంటూ గొర్రెలను ఢీకొట్టడంతో అక్కడికక్కడే దాదాపు 30వరకు గొర్రెలు మృతి చెందినట్లు యాదవులు, స్థానికులు తెలిపారు. ఆదివారం రోజున సాయంత్రం సమయంలో జరిగిన ఈసంఘటన వివరాల్లోకి వెళితే టీఎస్02యూఏ 6438 నెంబర్ గల లారీ గ్రానైట్ ఓవర్ లోడ్‌తో, మద్యం సేవించిన డ్రైవర్ అజాగ్రత్తగా డ్రైవింగ్ చేసుకుంటూ పెట్రోల్ బంక్ సమీపంలో ఎదురుగా వస్తున్న గొర్రెల మందను రాంగ్ రూట్‌లో వచ్చి ఢీకొట్టడంతో గొర్రెలు చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఘటన విషయాన్ని తెలుసుకున్న ఎస్సై బండి రాజేష్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. తమ జీవనాధారమైన గొర్రెలు చనిపోవడం వలన తాము తీవ్రంగా నష్టపోయామని, తమను ఆదుకొని నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు ముదిగిరి సమ్మయ్య, చౌదరి కనుకయ్య, యాదవ సంఘసభ్యులు కోరుతున్నారు. సంఘటన స్థలంలో జడ్పీటీసీ గీకురు రవీందర్, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డిలు బాధిత యాదవ కుటుంబాల సభ్యులను ఓదార్చారు.

# అక్రమ పట్టాను రద్దుచేసి న్యాయం చేయండి

**- అధికారులను వేడుకుంటున్న బాధితులు**

***రఘునాథపల్లి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :***

గత అనేక సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని సాగుచేసుకుంటు జీవనం సాగిస్తుండగా పక్క రైతులు అక్రమంగా పట్టాచేసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళ్లితే మండలంలోని గోవర్ధనగిరి గోపాలస్వామి గుట్ట సమీపం లోని 227సర్వేనంబర్‌లో ముసిపట్ల ఎల్లయ్య 2ఎకరాలు, చిలువేరు రేణుక 30గుంటలు వీరి ఇద్దరికి సంబంధించిన భూమిని అదేగ్రామానికి చెందిన వల్లెపు గట్టయ్య, వల్లెపు మల్లయ్య, వల్లెపు ఆగయ్య వల్లెపు కిష్టయ్య తమ ఆదీనంలో ఉన్న భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపించారు. ఇదేమని అడిగితే దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ బాధితులను బెదిరిస్తున్నారని బాధితులు వాపోయారు. అదేవిధంగా చిలువేరు రేణుక సాగుచేసుకుంటున్న 30గుంటల భూమిలో వరి పంటను ధ్వంసం చేశారని బోరున విలపించారు. ఇదేవిషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

# పరామర్శించిన కేకే మహేందర్ రెడ్డి



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలంలో పలువురు కుటుంబాలను సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన తహశీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న నరేష్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో మండల కో ఆప్షన్ సభ్యులు షాదుల్ పాషా అన్న నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు, మద్దికుంట గ్రామ శాఖ అధ్యక్షులు దొనుకుల కొండయ్య, సీనియర్ నాయకులు సత్యం గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రంజన్ నరేష్, ఎన్ఎస్‌యుఐ నాయకులు మడిదొడ్డి భాను తదితరులున్నారు.

హుజూరాబాద్ వార్త

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో

# మహా సుదర్శన యాగం



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మహా సుదర్శన యాగం వేద పండితులు డింగిరి ప్రవీణాచార్యులు, ఎలుబాక ఫణిశర్మ, దేశ్‌ముఖ్ విజయ్ శర్మ, నరేందర్ శర్మ, భార్గవ్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్, ఆకుల మహేందర్, ముదాం తిరుపతి, పంజాల అనిల్, ఆకుల శ్రీనివాస్, ఆకుల రామన్న, కట్కూకోజుల మహేందర్ దంపతులు యాగంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం 10 గంటలకి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం రథోత్సవం కార్యక్రమం ఉంటుందని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కృపకు పాత్రులు కాగలరని కమిటి సభ్యులు మాగంటి భాస్కర్ తెలిపారు.

## లెదర్ పార్కులు నిర్మించబోతున్న

# రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** 2024 బడ్జెట్ లో తెలంగాణలో రెండు లెదర్ పార్క్‌లు హైదరాబాద్‌లో, కరీంనగర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, పరిశ్రమల శాఖ మంత్రికి, మంత్రివర్గానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ లెదర్ పార్క్, చర్మకారుల సంఘం తరపున జమ్మికుంటకు చెందిన యునైటెడ్ ఫ్రంట్ వ్యవస్థాపకులు డా. ఆరెపల్లి రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురైనా లిడ్ క్యాప్ భూముల్లో వెంటనే లెదర్ పార్క్‌లను ప్రారంభించి ట్రైనింగ్ పొందిన ఆర్టిజన్స్‌కి దళిత మాదిగ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, గత తొమ్మిది సంవత్సరాలుగా గత ప్రభుత్వం మాదిగలను నిర్లక్ష్యం చేసిందని, వెంటనే ప్రస్తుత టిఎస్ఎల్ఐపిఎస్‌సి భూముల్లో పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇంచార్జి మొలుగు రాజు, జమ్మికుంట చర్మకారుల సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సంఘం రామంచ రాజారం, రాచపల్లి మనేష్, మడిపల్లి రమేష్, మారేపల్లి పోశెట్టి, మోతె స్వామి, చిట్యాల మొగిళి, కొండయ్య, గద్దపాక భూమయ్య, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ భారీ బహిరంగసభ విజయవంతం చేస్తాం

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**గంగాధర,ప్రభాతవార్త:** ప్రాజెక్టులు అప్పగింతలో నల్లగొండ జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందని అందుకు చలో నల్గొండను విజయవంతం చేస్తామని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులను కేఆర్‌ఎంబికి అప్పగించడంవల్ల నల్లగొండకు తీవ్ర నష్టం జరిగిందని, కృష్ణ జలాల పంపిణీని కూడా కేఆర్‌ఎంబికి అప్పగించడ్వారా ఎడమ కాల్వ రైతాంగం మళ్ళి తిరోగమనం అయ్యేలా పరిస్థితి వచ్చిందని అన్నారు. సాగర్ డ్యాం కేంద్ర బలగాల చేతికి పోయిందని అన్నారు. ఇదంత కాంగ్రెస్ వల్లే జరిగిందని ఆరోపించారు. కేసిఆర్ పదేళ్ళుగా ప్రాజెక్టులను కాపాడుకుంటూ వచ్చారని అన్నారు. అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ రెండునెలలోనే ప్రాజెక్టులన్ని కేఆర్‌ఎంబికి ఇవ్వడంపై మండిపడ్డారు. చలో నల్గొండను అడ్డుకునేందుకు కాంగ్రెస్ కుటిల ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. సభను విజయవంతం చేసి తీరుతామని అన్నారు. చలో నల్గొండ సభకు చొపన్నదండి నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని పిలుపు నిచ్చారు.

## పెద్దపల్లిలో అంబేద్కర్ భవనాన్ని తక్షణమే నిర్మించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

– సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ డిమాండ్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పరంగా నిర్లక్ష్యానికి





గురవుతున్న అంబేద్కర్ భవనాన్ని తక్షణమే నిర్మించాలని సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపాన నిర్మించ తలపెట్టిన అంబేద్కర్ భవన నిర్మాణం విషయంలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఏడు సంవత్సరాలు గడిచిన నేటికి పూర్తి కాలేదని అన్నారు. దీని వల్ల అంబేద్కర్ భవన నిర్మాణానికి సంబంధించిన భూమి కబ్జాకు గురవుతుందని, తక్షణమే జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన నిర్మాణాన్ని చేపట్టి దళిత ప్రజానీకానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఒక ప్రకటనలో కోరారు.

## 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఇటుకబట్టీలో పని చేయడానికి వచ్చిన ఒరిస్సా రాష్ట్రంలోని బోలంగిరి జిల్లాకు చెందిన చెంచులా బాయి ఆదివారం 108 అంబులెన్స్‌లో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. చెంచులా బాయి పురిటి నొప్పులతో బాధ పడుతుండగా, స్థానిక ఆశా కార్యకర్త రమణ డెలివరీ కోసం 108 అంబులెన్స్‌లోకు సమాచారం అందించారు. చందుర్తి



ఆసుపత్రికి తరలిస్తుండగా, అంబులెన్స్‌లోనే మగ బాబుకు జన్మనిచ్చారు. చెంచులా బాయికి ఇప్పటికే నలుగురు కూతుర్లు ఉన్నారు. ఐదవ సంతానంలో మగ బిడ్డకు జన్మనిచ్చింది. 108 సిబ్బంది విక్రం, బాబు, ఆశా కార్యకర్త రమణను చందుర్తి వైద్యాధికారి, మండల ప్రజాప్రతినిధులు అభినందించారు.

## అంకెల గారడీలాగా ప్రభుత్వ బడ్జెట్

– మాజీ ఎంపిపి పెంటయ్య

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడీలాగా ఉందని చందుర్తి మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు ఈ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు ఏ మాత్రం పొంతన లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ఈ బడ్జెట్ నిధులు సరిపోవని అన్నారు. ముఖ్యంగా ఈ బడ్జెట్‌లో రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. రైతు భరోసా, రైతు రుణ మాఫీ, కల్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాలకు ఈ బడ్జెట్ నిధులు సరిపోవని అన్నారు.



## హైమాస్ట్ లైట్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా గ్రామంలో మల్లన్న దేవాలయం వద్ద ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసి హైమాస్ట్ లైట్‌ను కాంగ్రెస్ మండల



అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో సేవాలాల్ తండా వాసులకు ప్రభుత్వంచే పూర్తి సహకారం ఉంటుందని, తండా అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య, ఆలయ కమిటీ సభ్యులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రంజన్ నరేష్, సేవాలాల్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు లకావత్ పెద్ద మున్నా, ఉపాధ్యక్షులు పిట్ల ప్రశాంత్, మిడిదొడ్డి భాను తదితరులున్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి విశేష పూజలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ఆర్యవైశ్య ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ మండల ఆర్యవైశ్యులంతా వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి అమ్మవారికి పంచామృత అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమాన్ని ముస్తాబాద్‌లోని చందా విజయ్ కుమార్ ఇంట్లో నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్యులు



సతీసమేతంగా పిల్లలతో హాజరై అమ్మవారి కృపా కటాక్షాలు పొందారు.

## యువ చైతన్య దీపం ఫౌండేషన్‌కు వస్త్రాల వితరణ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం నర్సింగపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల కార్యక్రమానికి వచ్చిన వస్త్రాలను యువ చైతన్య దీపం ఫౌండేషన్ ద్వారా అనాథ వృద్ధులకు, యాచకులకు పంపిణీ కొరకు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శేఖర్ సేనాపతికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. అనాథలు, వృద్ధుల కోసం వస్త్రాలను అందజేసిన గౌడ సంఘానికి శేఖర్ సేనాపతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మెరుపుల రాజేశం గౌడ్, ఉపాధ్యక్షులు సంపునూరి దేవయ్య గౌడ్, నాయకులు బైరగోని రమేష్ గౌడ్, దశరథం గౌడ్, రాజేశం గౌడ్, లస్మయ్య గౌడ్, గుర్రం రాజయ్య గౌడ్, వంగ శంకర్ గౌడ్, మెరుపుల నర్సయ్య గౌడ్, గుర్రం దేవయ్య గౌడ్, బైరగోని దేవయ్య గౌడ్ తదితరులున్నారు.



పెద్దపల్లి వార్త



## తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్

– జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్ బాబు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్ర శాసన సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, శాసన మండలిలో ఐటి, పరిశ్రమలు, శాఖ సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన ఎన్నికల హామీలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇది నిదర్శనమని, అన్ని వర్గాల ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం బడ్జెట్ కేటాయించడం పట్ల ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఇతర మంత్రులు సమష్టిగా చేస్తున్న కృషికి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని, కాంగ్రెస్ ఎమ్మెల్యే, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో సహా ఎన్నికైన తర్వాత నుంచి ఎన్నికల సమయంలో కన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి తమ నియోజక వర్గ ప్రజల శ్రేయస్సే ముఖ్యంగా నిరంతరం కృషి చేస్తున్న క్రమంలో ఎమ్మెల్యేలకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. దశలవారీగా ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామని, పని చేసే ప్రభుత ్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.



## గ్రామీణ బంద్, సమ్మెలో పాల్గొనాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్తంగా ఈ నెల 16న జరిగే గ్రామీణ బంధు, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ



భారత కార్మిక సంఘాల సమాక్య (ఐఎఫ్‌టియు) అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) సంఘాల ఆధ్వర్యంలో అంతర్గాం మండల కేంద్రం నుంచి బైక్ ర్యాలీని ఆదివారం నిర్వహించారు. అక్కడి నుంచి పెద్దంపేట, రామగుండం, గోదావరిఖని వరకు బైక్‌ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 16న గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని, ఈ బంద్‌లో, సమ్మెలో కార్మికులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, జిల్లా నాయకులు ఎం.దుర్గయ్య, బి.బుచ్చయ్య, ఎం.కొమురయ్య, కె.లింగమూర్తి, పి.మొండయ్య, ఎండి.యూసుఫ్, ఎడ్ల రవి కుమార్, ఎ.చంద్రయ్య, రాజయ్య, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి మల్లేష్, రాజకొమురయ్య, వంతు ఆనంద్, రామస్వామి, రమేష్, ఎ.తిరుపతి, బాలకృష్ణ, దూలం సతీష్, ఆర్.రాయమల్లు, గుండు రాజయ్య, శంకర్ తదితరులున్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఫిషర్‌మెన్ ప్రధాన కార్యదర్శిని ఘనంగా సత్కరించిన ముదిరాజ్ సంఘ సభ్యులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

జిల్లా కాంగ్రెస్ ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియామకమైన చెన్నమనేని ప్రశాంత్‌ను మండేపల్లి గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు తంగళ్ళపల్లిలో శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన ముదిరాజ్ సంఘ సభ్యులకు ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త



## పెద్దపల్లిలో అంబేద్కర్ భవనాన్ని తక్షణమే నిర్మించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

– సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ డిమాండ్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పరంగా నిర్లక్ష్యానికి



గురవుతున్న అంబేద్కర్ భవనాన్ని తక్షణమే నిర్మించాలని సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపాన నిర్మించ తలపెట్టిన అంబేద్కర్ భవన నిర్మాణం విషయంలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఏడు సంవత్సరాలు గడిచిన నేటికి పూర్తి కాలేదని అన్నారు. దీని వల్ల అంబేద్కర్ భవన నిర్మాణానికి సంబంధించిన భూమి కబ్జాకు గురవుతుందని, తక్షణమే జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన నిర్మాణాన్ని చేపట్టి దళిత ప్రజానీకానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఒక ప్రకటనలో కోరారు.

## 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఇటుకబట్టీలో పని చేయడానికి వచ్చిన ఒరిస్సా రాష్ట్రంలోని బోలంగిరి జిల్లాకు చెందిన చెంచులా బాయి ఆదివారం 108 అంబులెన్స్‌లో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. చెంచులా బాయి పురిటి నొప్పులతో బాధ పడుతుండగా, స్థానిక ఆశా కార్యకర్త రమణ డెలివరీ కోసం 108 అంబులెన్స్‌లోకు సమాచారం అందించారు. చందుర్తి



ఆసుపత్రికి తరలిస్తుండగా, అంబులెన్స్‌లోనే మగ బాబుకు జన్మనిచ్చారు. చెంచులా బాయికి ఇప్పటికే నలుగురు కూతుర్లు ఉన్నారు. ఐదవ సంతానంలో మగ బిడ్డకు జన్మనిచ్చింది. 108 సిబ్బంది విక్రం, బాబు, ఆశా కార్యకర్త రమణను చందుర్తి వైద్యాధికారి, మండల ప్రజాప్రతినిధులు అభినందించారు.

## అంకెల గారడీలాగా ప్రభుత్వ బడ్జెట్

– మాజీ ఎంపిపి పెంటయ్య

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడీలాగా ఉందని చందుర్తి మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు ఈ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు ఏ మాత్రం పొంతన లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ఈ బడ్జెట్ నిధులు సరిపోవని అన్నారు. ముఖ్యంగా ఈ బడ్జెట్‌లో రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. రైతు భరోసా, రైతు రుణ మాఫీ, కల్యాణ లక్ష్మీ, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాలకు ఈ బడ్జెట్ నిధులు సరిపోవని అన్నారు.



## హైమాస్ట్ లైట్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా గ్రామంలో మల్లన్న దేవాలయం వద్ద ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసి హైమాస్ట్ లైట్‌ను కాంగ్రెస్ మండల



అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో సేవాలాల్ తండా వాసులకు ప్రభుత్వంచే పూర్తి సహకారం ఉంటుందని, తండా అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య, ఆలయ కమిటీ సభ్యులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రంజన్ నరేష్, సేవాలాల్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు లకావత్ పెద్ద మున్నా, ఉపాధ్యక్షులు పిట్ల ప్రశాంత్, మిడిదొడ్డి భాను తదితరులున్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి విశేష పూజలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ఆర్యవైశ్య ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ మండల ఆర్యవైశ్యులంతా వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి అమ్మవారికి పంచామృత అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమాన్ని ముస్తాబాద్‌లోని చందా విజయ్ కుమార్ ఇంట్లో నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్యులు



సతీసమేతంగా పిల్లలతో హాజరై అమ్మవారి కృపా కటాక్షాలు పొందారు.

## యువ చైతన్య దీపం ఫౌండేషన్‌కు వస్త్రాల వితరణ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం నర్సింగపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల కార్యక్రమానికి వచ్చిన వస్త్రాలను యువ చైతన్య దీపం ఫౌండేషన్ ద్వారా అనాథ వృద్ధులకు, యాచకులకు పంపిణీ కొరకు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శేఖర్ సేనాపతికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. అనాథలు, వృద్ధుల కోసం వస్త్రాలను అందజేసిన గౌడ సంఘానికి శేఖర్ సేనాపతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మెరుపుల రాజేశం గౌడ్, ఉపాధ్యక్షులు సంపునూరి దేవయ్య గౌడ్, నాయకులు బైరగోని రమేష్ గౌడ్, దశరథం గౌడ్, రాజేశం గౌడ్, లస్మయ్య గౌడ్, గుర్రం రాజయ్య గౌడ్, వంగ శంకర్ గౌడ్, మెరుపుల నర్సయ్య గౌడ్, గుర్రం దేవయ్య గౌడ్, బైరగోని దేవయ్య గౌడ్ తదితరులున్నారు.



## తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్

– జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్ బాబు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్ర శాసన సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, శాసన మండలిలో ఐటి, పరిశ్రమలు, శాఖ సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన ఎన్నికల హామీలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇది నిదర్శనమని, అన్ని వర్గాల ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం బడ్జెట్ కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఇతర మంత్రులు సమష్టిగా చేస్తున్న కృషికి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని, కాంగ్రెస్ ఎమ్మెల్యే, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో సహా ఎన్నికైన తర్వాత నుంచి ఎన్నికల సమయంలో కన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి తమ నియోజక వర్గ ప్రజల శ్రేయస్సే ముఖ్యంగా నిరంతరం కృషి చేస్తున్న క్రమంలో ఎమ్మెల్యేలకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. దశలవారీగా ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామని, పని చేసే ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.



## గ్రామీణ బంద్, సమ్మెలో పాల్గొనాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్తంగా ఈ నెల 16న జరిగే గ్రామీణ బంధు, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ



భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) సంఘాల ఆధ్వర్యంలో అంతర్గాం మండల కేంద్రం నుంచి బైక్ ర్యాలీని ఆదివారం నిర్వహించారు. అక్కడి నుంచి పెద్దంపేట, రామగుండం, గోదావరిఖని వరకు బైక్‌ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 16న గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని, ఈ బంద్‌లో, సమ్మెలో కార్మికులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, జిల్లా నాయకులు ఎం.దుర్గయ్య, బి.బుచ్చయ్య, ఎం.కొమురయ్య, కె.లింగమూర్తి, పి.మొండయ్య, ఎండి.యూసుఫ్, ఎడ్ల రవి కుమార్, ఎ.చంద్రయ్య, రాజయ్య, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి మల్లేష్, రాజకొమురయ్య, వంతు ఆనంద్, రామస్వామి, రమేష్, ఎ.తిరుపతి, బాలకృష్ణ, దూలం సతీష్, ఆర్.రాయమల్లు, గుండు రాజయ్య, శంకర్ తదితరులున్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఫిషర్‌మెన్ ప్రధాన కార్యదర్శిని ఘనంగా సత్కరించిన ముదిరాజ్ సంఘ సభ్యులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

జిల్లా కాంగ్రెస్ ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియామకమైన చెన్నమనేని ప్రశాంత్‌ను మండేపల్లి గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు తంగళ్ళపల్లిలో శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన ముదిరాజ్ సంఘ సభ్యులకు ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, తదితరులున్నారు.



# ఒరిస్సా కార్మికుల మృతికి కారకులెవరు ?





## - వరుస సంఘటనలు జరుగుతున్న మౌనం పాటిస్తున్న ప్రభుత్వ అధికారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలోని రాఘవపూర్, రాంపల్లి, రంగాపూర్, సుల్తానాబాద్ ఇలా అనేక ఇటుక బట్టీలలో ఒరిస్సా కార్మికులు నిత్యం ఏదో ఒక సంఘటనలో మృత్యువాత పడుతున్నారు. ముఖ్యంగా పొరుగు రాష్ట్రానికి చెందిన వారు కావడంతో వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, అదేవిధంగా చదువు లేకపోవడంతో ఏ సమస్యలు ఉన్న కనీసం ఏ అధికారికి చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని ఒరిస్సా కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాకుండా వీరి అమాయకత్వాన్ని ఇటుక బట్టీ వ్యాపారులు కార్మికుల శ్రమదోపిడీకి గురి చేస్తున్నారు. అదేవిధంగా బడీడు పిల్లలను అండర్ 17 ఇయర్స్ చదువులకు దూరం చేస్తున్నారు. దీంతో ఇటుక బట్టి వ్యాపారులు ఆడింటి ఆట పాడిందే పాట అన్నట్టుంది వీరి వ్యాపారం. అంతేగాకుండా కార్మికులకు సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో ఒకే చిన్న గదులలో పదుల సంఖ్యలో ఒకే కుటుంబం కొనసాగిస్తుండటంతో అనేక రోగాల బారీన పడుతున్నారు. వీరిపై ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి, వారి సమస్యల పట్ల ఏ ఒక్క రోజూ తనిఖీలు నిర్వహించడం లేదు. దీంతో ఇటుక బట్టి వ్యాపారాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ఇలా ఉండగా, పెద్దపల్లి మండలంలోని గౌరీపేట ఇటుక బట్టీల్లో ఇద్దరు మృతి చెందిన స్పందించాల్సిన రెవెన్యూ, కార్మిక శాఖ, పోలీసు శాఖ అధికారులు స్పందించకపోవడం గమనార్హం. పై అధికారులు స్పందించాల్సి ఉన్న కనీసం అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. 35 మందికి ఆహారం వికటించి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అందులో ఇద్దరు మృతి చెందగా, 30 మంది కార్మికులు కరీంనగర్, పెద్దపల్లి ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారి పాలన చూడాల్సిన ఇటుక బట్టీ యాజమనులు కనీసం పట్టించుకున్న పరిస్థితులు లేవని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బదిలీపై వెళ్తున్న మల్లాపూర్ ఎస్సైకి సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ ఎస్సైగా నవీన్‌కుమార్ మల్లాపూర్‌లో రెండు సం.లు విధులు నిర్వహించి అందరికి అందుబాటులో ఉండి యువతను సన్మార్గం వైపు నడిపించి బదిలీపై కథలాపూర్ వెళ్తున్న తరుణంలో ఆయనను దళిత, బహుజన సంఘాల అధ్వర్యంలో ఆదివారం మల్లాపూర్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు ఎర్ర రమేష్ అడ్వకేట్, అంబేద్కర్ సంఘాల మండల నాయకులు దళిత రాజు, ఉయ్యాల లక్ష్మణ్, మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్యం రఘు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి దేవాలయంలో ఘనంగా అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని వాసవి దేవాలయంలో అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా పురోహితులు భాస్కర శర్మ, బాలకృష్ణ ఆధ్వర్యంలో స్థాపిత దేవత పూజ నవగ్రహ పూజ, అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకం, యజ్ఞం, పూర్ణహుతి కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, , ఆర్యవైశ్య సంఘ పట్టణాధ్యక్షుడు మైలారపు రాంబాబు, సభ్యులు ఎల్మి రవి, కొత్త నవీన్, ఆలయ అధ్యక్షుడు చాడ సురేష్, వాసవి గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్, శ్రీనివాస్, సంతోస్, జొన్న శ్రీనివాస్, మనీష్, తదితరులు పాల్గొన్నారు.

## లాంగ్ జంప్ రాష్ట్ర స్థాయిలో ఎంపికైన హర్షవర్ధన్‌కు ఘన సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన అండర్ 12 లాంగ్ జంప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన హర్షవర్ధన్ రాజును బట్రాజు కుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మెడల్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్య క్తం చేస్తూ రాబోయే రోజుల్లో కృషి, పట్టుదలతో రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించి బట్రాజు కులా సంఘానికి, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని కోరుతూ హర్షవర్ధన్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అర్వ శ్రీనివాసరాజు, సంజయ్‌రాజు, చంద్రశేఖర్‌రాజు, శ్రీనివాస రాజు, కమలాకార్ రాజు, నాగరాజు, మహేంధర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని వేములకుర్తి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి ఆదివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఎస్ఆర్ఈజీఎస్ నిదులు నుండి మంజూరైన రూ.3లక్షలతో 4 సిసి రోడ్ల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దేశెట్టి మమత రాజరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆసతి రాజం, ఎంపిఓ కృపాకర్, కార్యదర్శి శ్రీకాంత్, ఎస్ఎల్ మండలాధ్యక్షుడు దూదిగం గంగాధర్, సింగిల్ విండో డైరెక్టర్లు గడ్డం శంకర్‌రెడ్డి, రాజన్న, కాంగ్రెస్ నాయకులు ముత్తన్న రమేష్, తేజ,తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలి : ఎమ్మెల్యే కోమటిరెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



స్నేహపూర్వక వాతావరణంలో క్రీడలను నిర్వహించుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ధర్మోజిగూడెంలో నిర్వహించిన వెస్ట్ చౌటుప్పల్ ప్రిమియం లీగ్-1 క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆదివారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని బహుమతి ప్రధానోత్సవం చేశారు. మొదటి బహుమతి కింద రూ.లక్ష నగదు, రెండో బహుమతి కింద రూ.రూ.50 వేల నగదుతో పాటు షీల్డులను అందజేసి క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, క్రీడల నిర్వాహణ దాత పబ్బు రాజుగౌడ్, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేష్‌గౌడ్, బొబ్బిళ్ల మురళి తదితరులున్నారు.

## మున్నూరు కాపు భవనం కోసం తనవంతు సహకారం : ఎమ్మెల్యే

బీబీనగర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో మున్నూరు కాపు భవనం కోసం ఆ సంఘం అధ్యక్షులు మీసాల నర్సింహా ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంకూరి రవి, పోడిశెట్టి శ్రీనివాస్, పద్మ చరణ్, రాజ్, సంకూరి రాజు, తోట మహేష్, సంకూరి సాయిరామ్, తోట హరిక్రిష్ణ, మీసాల శంకర్, శేఖర్, పద్మ, సాయి, చందర్, సంకూరి అనిల్, రాజేష్, శివ తదితరులున్నారు.

## పింగల్ అన్న సేవాదల్ ఆద్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టుల వితరణ

బీబీనగర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామంలోని యువత నిర్వహించే జైనపల్లి క్రికెట్ లీగ్‌ను ఈ ఏడాది బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, ఎస్ఐ ఎన్.రమేష్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర ్భంగా క్రికెట్ క్రీడాకారులకు సమకూర్చిన టీ షర్టులను ఆయన అందజేశారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడంతో పాటు వారిలో ఐక్యమత్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు మొరిగాడి బాలమల్లేశం, రమేష్, మహేష్, పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్‌గౌడ్, అధ్యక్షులు ఎండి.మోయిన్, యూత్ అధ్యక్షులు ఎలుగల నరేందర్, తుమ్మల నర్సింహారెడ్డి, బాల పోషయ్య, అమరేందర్, చంద్రమౌళి, నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్, బాస్కర్, దూడల మధు, రాజు, శ్రీకాంత్, బాలక్రిష్ణ తదితరులున్నారు.

## ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయ కమిటి ఎన్నిక

నాంపల్లి,11ఫిబ్రవరి,ప్రభాతవార్త:

నాంపల్లి మండల కేంద్రంలోని ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటిని ఆదివారం ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.దేవాలయ చైర్మన్‌గా పెద్దిరెడ్డి అనంతరెడ్డి, కన్వీనర్‌గా పానుగంటి వెంకటయ్య, వైస్ చైర్మన్‌గా వీరమళ్ల నాగరాజు, పూల చక్రదర్,బిరుదోజు సుదర్శన్ చారి,ప్రధాన కార్య దర్శిగా కామిశెట్టి యాదయ్య,పంగ కొండయ్య,పూల శివ, సహాయ కార్య దర్శిగా తిరుమణి శేఖర్,కోశాధికారిగా పూల యాదగిరి ,సంస్కృతి కార్య దర్శిగా నాంపల్లి చంద్రమౌళి,ప్రచార కార్యదర్శిగా గాదెపాక రమేష్‌తోపాటు ఆరుగురు గౌరవాధ్యక్షులు ,ఆరుగురు గౌరవ సలహాదారులుగా ,15మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పూల వెంకటయ్య,కోట రఘునందన్, చిరుమామిళ్ల గిరిబాబు, పెద్దిరెడ్డి రాజు, పన్నాల మల్లయ్య,ఈద శేఖర్, ఎదుళ్ల రాములు, సుదర్శన్‌చారి, కామనబోయిన గిరి,నాగరాజు, కేశవులు, ఈశ్వరయనయ, పూల వేలాద్రి,శంకర్, రాశిక వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ ని పరిశీలిస్తున్న నాయకులు

చిట్యాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

మున్సిపల్‌లోని ఉరుమడ్ల రోడ్డులో దగ్గర డ్రైనేజీ సమస్య ఉన్నదని మైనార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆదివారం డ్రైనేజీని పరిశీలించి పున: నిర్మిస్తామని వారికి హామీ ఇచ్చారు. మసీద్ లోపటికి వెళ్ళే దారిలో డ్రైనేజీ మీద స్లాబ్‌ను వేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రెముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, కో ఆప్షన్ మెంబర్ ఎండి జమీరుద్దిన్, ఎండి ముబీన్, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



# చిన్న పిల్లల కిడ్నాప్ వదంతులను నమ్మవద్దు

-- తప్పుడు వదంతులు సృష్టిస్తే చర్యలు తప్పవు

-- మల్యాల సిఐ దామోదర్ రెడ్డి

మల్యాల, ప్రభాత వార్త:

తప్పుడు వదంతులను ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే చర్యలు తప్పవని మల్యాల సిఐ దామోదర్ రెడ్డి హెచ్చరించారు. మల్యాల మండలంలో చిన్న పిల్లల కిడ్నాప్ కలకలం అనేది అవాస్తవమని తెలిపారు. సోషల్ మీడియాలో ఇటీవల వస్తున్న వీడియోలు, ఫోటోలు, వదంతుల పట్ల వాస్తవాలు తెలుసుకోకుండా వాటిని ఇతరులకు పంపవద్దని, వదంతులతో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మల్యాల సిఐ అన్నారు. ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు తాము 24/7 సిద్ధంగా ఉన్నట్లు పోలీస్ సర్కిల్ లోని మల్యాల, పెగడపల్లి, కొడిమ్యాల మండలాల పరిధిలో అనుమానస్పద వ్యక్తులు, వాహనాల పట్ల ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో వదంతులను నమ్మి ఆందోళనకు గురి కావద్దని, చిన్న పిల్లలను కిడ్నాప్ చేయడానికి మారువేషంలో ముఠాలు వస్తున్నాయన్న వదంతులు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నాయని, వాటిని నమ్మొద్దని, అవి వాస్తవం కాదన్నారు. శనివారం మల్యాలలో బాలుడి కిడ్నాప్ కలకలం చెలరేగిందని, అది నిజం కాదన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో సిసి పుటేజీలు పరిశీలించిన



తర్వాత బాలుడును వారి తల్లిదండ్రులు, పెద్ద మనుషులు సమక్షంలో విచారణ కూడా జరిపామన్నారు. బాలుడు గత 10రోజుల నుండి స్కూల్ కు వెళ్ళకుండా పెద్దమ్మ ఇంటికి వెళ్ళినాడని, శనివారం స్కూల్‌కు వెళ్ళకుండా పెద్దమ్మ ఇంటికి వెళ్ళిన్నాడని శనివారం స్కూల్ కు వెళ్ళే సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తనను కారు లోపటికి తీసుకునే ప్రయత్నం చేశారని అనిపించిందని, తర్వాత ఎవరు కనిపించలేదని, నాకు ఏమి గుర్తుకు లేదని పేర్కొనడంతో కిడ్నాప్ యత్నం వాస్తవం కాదని తేలిపోయిందని సిఐ దామోదర్ రెడ్డి తెలిపారు. ఎక్కడైనా ఎవరైనా అనుమానాస్పదంగా వాహనం గానీ కనిపించిన యెడల వెంటనే డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేయాలని సిఐ సూచించారు. ప్రజల కోసం పోలీసులు నిరంతరం బ్లూకోల్ట్ సిబ్బందితో పాటు పెట్రోలింగ్ వాహనం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.

# మల్యాలలో బినామీ రేషన్ డీలర్లకి పోరు....!!!

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాలలోని ఖాళీగా ఉన్న కొన్ని రేషన్ దుకాణాలపై కొన్ని సంవత్సరాలుగా ఎప్పటికప్పుడు అధికార పార్టీకి చెందిన బినామీ వ్యక్తులపై షాప్ లో నిర్వహణ నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయా దుకాణాలపై ఓ నాయకుడు కన్నేసి తనకే డీలర్ల నిర్వహణ అప్పగించాలని ఆ పార్టీ నాయకుడు అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. దీంతో మల్యాలలో ఉన్న ఆయా షాపులకి సకాలంలో సరుకులు అందకపోగా ఇప్పటికి బాధ్యత నిర్వహిస్తున్న ఆయా నిర్వాహకులు వారికి సమాధానం చెప్పలేక బిత్తరపోతున్నారు. మల్యాలలో కొందరికి రేషన్ సరుకులు అంది మరికొందరికి అందకపోవడం వల్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారణం ఓ నాయకుడు తన చేతిలోనే బినామీ డీలర్ షిప్ కావాలని అధికారులపై తో పాటుగా ఎమ్మెల్యే వద్ద కూడా ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. గతంలో కూడా అధికారంలో ఉన్న ప్రభుత్వంలో కొందరి బినామీల పేరుతో నడిపిస్తున్న కూడా అధికారులు వాటిపై చర్యలు తీసుకోలేదు. దీంతో మల్యాల లో మూడు రేషన్ షాప్ లకి సకాలంలో సరుకులు విడుదల కాకపోవడం వల్ల ప్రతినెల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా సదరు నాయకుడు వ్యవహరిస్తున్న తీరు ఆ పార్టీలోనే విభేదాలకు దారి తీయడం గమనార్హం. కాగా జాతీయ ప్రజా పంపిణీ విధానంలో రెవెన్యూ అధికారులు కూడా ప్రజలకు అందించే సేవలు విషయంలో సకాలంలో స్పందించకపోవడం, ప్రజా పంపిణీ వ్యవస్థ పై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ లేకుండా అధికారులు స్పందించకపోవడం కూడా అధికారుల నిర్లక్ష్యమేనని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం గుడి వద్ద బోరు వేసిన పిల్లలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం గూడెం గ్రామంలో కురుమ కులస్థులు ఆరాధ్య దైవమైన బీరన్న దేవాలయాన్ని కురుమ కులస్థులు నూతనంగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఒగ్గు కళాకారుడు, కీ.శే. వీరముష్టి సంపత్ జ్ఞాపకార్థం తన కుమారుడు నాని, కూతురు స్వీటీ నూతనంగా నిర్మిస్తున్న గుడి ఆవరణ లో బోరు వేపించుటకు ముందుకు వచ్చారు. ఆదివారం గుడి ఆవరణలో బోరు నిర్మాణ పనులకు కురుమ కుల పెద్దలు వీరముష్టి రాజ కొమురయ్య శంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. గుడికి వచ్చే భక్తులకు గుడి ఆవరణలో నీటి సమస్య ఉండకూడదనే సంకల్పంతో ప్రచార మాధ్యమాలలో కులస్థులు పంచుకున్నారు. సందేశానికి సానుకూలంగా స్పందించి బోర్ వేయుటకు ముందుకు వచ్చిన నిర్మాణ దాతలకి గూడెం గ్రామ కురుమ



కులస్థులు కృతజ్ఞతలు తెలిపారు. వారి కుటుంబానికి బీరయ్య దేవునికి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్లస్వామి, వీరముష్టి బీరయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ రూకల్పనే లక్ష్యంతా మనమంతా పని చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

మన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందని, వాటిని వినియోగించుకుంటూ వికసిత్ భారత్ రూకల్పనే లక్ష్యంగా మనమంతా పని చేయాలని కేంద్ర రసాయన ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ అన్నారు. ఆదివారం పెద్దపల్లిలోని జ్యోతి నగర్‌లో నిర్వహించిన వికసిత్ భారత్ యాత్రలో కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారుడు మనోజ్ సేతీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వివిధ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మేనేజర్ శివ ప్రసాద్, రెవెన్యూ డివిజన్ అధికారి మధు మోహన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, తహశీల్దార్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ పాగాల సోని, సంబంధిత అధికారులు, మెప్మా సిబ్బంది, మహిళలు, ఆశా వర్కర్లు, మెడికల్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.



## చెరువులో పడి బర్ల కాపరి గల్లంతు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన చల్ల లింగయ్య (50) అనే బర్ల కాపరి చెరువులో పడి గల్లంతయ్యాడు. ఆదివారం మధ్యాహ్నం బర్లను మేతకు తీసుకెళ్లిన చల్ల లింగయ్య బర్లను చెరువు దాటించే క్రమంలో చెరువు మధ్యలో మునిగి గల్లంతయ్యాడని స్థానికులు తెలిపారు. వెంటనే ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో గల్లంతయిన వ్యక్తి కోసం గాలించారు. ఎంతకీ చల్ల లింగయ్య దొరకపోవడంతో, రాత్రి వరకు గాలింపు చర్యలను కొనసాగించారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



అనారోగ్యంతో మృతి చెందిన తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి హైస్కూల్‌లో 1991-92 పదో తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు స్నేహ బంధాన్ని చాటు కున్నారు. తమతోపాటు పదవ తరగతి వరకు చదువుకున్న రాజ శేఖర్ రెడ్డి గత కొద్ది సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. రాజశేఖర్ భార్య కూడా అనారోగ్యం పాలవడంతో కుటుంబ పోషణ కష్టంగా ఉందని తెలుసుకున్న స్నేహితులు 50 కేజీల రైస్ బ్యాగ్, 100 రూపాయల నగదును అందరూ కలిసి కుటుంబ సభ్యులకు అందించారు. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని రాజశేఖర్ భార్యకు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, చంద్రమౌళి తదితరులున్నారు.

## వృద్ధురాలు మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ

వేములవాడ, ప్రభాతవార్త:



వృద్ధురాలు మెడలో నుంచి బంగారు గొలుసు ఎత్తుకెళ్లిన సంఘటన ఆదివారం వేములవాడలో చోటు చేసుకుంది. వేములవాడ సిఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లాకు చెందిన వృద్ధురాలు రాజన్న దర్శనానికి కుటుంబ సభ్యులతో వచ్చిందని అన్నారు. వసతి గదుల వద్ద దింపుతా అని మాయ మాటలు చెప్పి గ్లామర్ బైక్‌పై ఎక్కించుకొని చెరువు సమీపంలోకి తీసుకెళ్లి మూడున్నర తులాల బంగారు పుస్తెలు తాడును ఎత్తుకెళ్లాడని తెలిపారు. ఆలయంలోని సిసి కెమెరాలు పరిశీలించగా, దొంగ వృద్ధురాలిని ఎక్కించుకొని వెళ్లే వీడియోలు లభ్యమయ్యాయని అన్నారు. నిందితుని వాహనంపై 3 నెంబర్ రాసి ఉందని పేర్కొన్నారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, సిసి పుటేజీల ఆధారంగా విచారణ వేగవంతం చేశామని సిఐ అన్నారు.

## పోత్కపల్లి ఎస్ఐ గా అశోక్ రెడ్డి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఎస్. శ్రీధర్ బదిలీపై జూలపల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్ళారు. కాగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న జి. అశోక్ రెడ్డి బదిలీ అయి పోత్కపల్లి పోలీస్ స్టేషన్ కు ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టనున్నారు.

# మూడవవిడత ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు

**-పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించిన డీఐఈవో**

*జనగామ టౌన్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో మూడవవిడత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు మొదటి రోజైన ఆదివారం ప్రారంభమైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో నిర్వ హించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీ లించారు. జిల్లాలో ఆదివారం నుంచి మూడవ విడత ఫిబ్రవరి 11నుంచి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా, విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే జనరల్ పరీక్షకు 355మంది విద్యార్థులు హాజరు కావాల్సి న ఉండగా 345మంది విద్యార్థులు హాజరు కాగా, 10మంది విద్యార్థులు గైర్హాజర య్యారు. అదేవిధంగా ఒకేషనల్‌కు పరీక్షలకు మొత్తం విద్యార్థులు 453మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 394 మంది విద్యార్థులు హాజరుకాగా, 59మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరిగే పరీక్షలకు జనరల్ పరీక్షలకు హాజరు



కావాల్సి న విద్యా ర్థులు 199మంది కాగా, 196మంది విద్యా ర్థులు హాజరు కాగా ముగ్గురు విద్యార్థులు గైర్హాజర య్యారు. ఒకేషనల్ పరీక్షకు 326 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 295మంది హాజరు కాగా, 31మంది విద్యా ర్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఈసందర్భంగా పరీక్షలు నిర్వహించిన కేంద్రాలను డీఐఈవో బైరి శ్రీనివాస్‌తోపాటు డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు జఫర్‌గడ్‌లోని మోడల్ జూనియర్ కాలేజీతో పాటు ప్రభుత్వ జూనియర్ కాలేజ్, టీఎస్‌డబ్ల్యూ ఆర్‌జెఏసీ జఫర్‌గడ్ కళాశాలలను వారు సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీ లించారు.

# కరాటే ఆత్మ స్థైర్యాన్నిస్తుంది

**విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి: మంత్రి సీతక్క**

*ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

కరాటే ఆత్మ స్థైర్యాన్ని ఇస్తుందని, విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ్య (సీతక్క) అన్నారు. స్థానిక



ఐటిడిఏ గిరిజన భవన్‌లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆరవ కారటే చాంపియన్ షిప్ పోటీలకు ముఖ్య అతిధిగా ఐటిడిఏ పీవో అంకిత్‌తో కలిసి ఆది వారం హాజరైనారు. ఈ సందర్భంగా కరాటే చాంపియన్‌షిప్ (ఓవరాల్)గా శ్రీరామ్ నాయక్, 14



సంవత్సరాల బాలుర విభాగంలో ఏటూర్ నాగారానికి చెందిన ధనుష్, 12 సంవత్స రాల బాలికల విభాగంలో వరంగల్‌కు చెందిన మేఘనలు విజేతలుగా నిలవగా, గెలుపొందిన వారికి బహుమతులను మంత్రి సీతక్క చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే ఛాంపియన్ షిప్ రాష్ట్ర మరియు ములుగు జిల్లా అధ్యక్షులు ఊరుగొండ చంద్రశేఖర్, పాయం సురేష్, కూరాకుల సమ్మయ్య, వివిధ జిల్లాల కరాటే మాస్టర్లు ,600 మంది క్రీడా కారులు పాల్గొన్నారు.

# ప్రమాదమని తెలిసినా ఆగని ప్రయాణాలు

*కేసముద్రం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

ప్రమాదమని తెలిసినా ఓవర్‌లోడ్ ప్రయాణాలు ఆగడం లేదు. కేసులు పెడతామని అధికారులు హెచ్చరించినా పట్టించుకునే పరిస్థితి లేదు. ప్రతి నిత్యం కూలీ పనులకు వెళ్లే వ్యవసాయ కూలీలు లెక్కకు మించి ఆటోలలో ఎక్కి ప్రయాణిస్తున్నారు. చేతినిండా పని దొరికనపుడే నాలుగు రాళ్లు సంపాదించుకోవాలన్న ఆశతో కూలీల పడుతున్న తాపత్రయం ఈ ప్రయాణ దృశ్యాలను చూస్తే అర్థమవుతుంది. ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని తెలిసినా వారు ప్రమాదకర ప్రయాణాలు చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా కేసముద్రం ప్రాంతంలో మిర్చి తోటలతో పాటు ఇతర పనులకు వెళ్లే కూలీలు ఆటోల్లో కిక్కిరిసి ప్రయాణిస్తున్నారు. గతంలో ఇలాంటి ప్రయాణాలు చేస్తున్న క్రమంలో ప్రమాదాలు జరిగి కూలీలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలున్నాయి. మిర్చి తోటలు ఏరేందుకు గ్రామాల నుండి ట్రాక్టర్లు, ట్రాలీ ఆటోలు, ఆటోలలో కూలీలు దూర ప్రాంతాలకు తరలి వెళుతున్నారు. పరిమితికి మించి కూలీలను ఎక్కించు కొని వెళుతున్న ఆటో వాలాలకు పోలీసుల జరి మానాలు విధించడంతో పాటు హెచ్చరికలు చేసినప్పటికీ వారు తమ వ్యాపకాన్ని ఆపడంలేదు. ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలను నిరోధించా లంటే గ్రామాలలో ఎక్కడికక్కడ అధికారుల కట్టడి చేస్తూ



ప్రయోజనం కనిపించ వచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఎల్కతుర్తిలో బెల్టు షాపులు ఫుల్

**-మద్యం మత్తులో యువత**

**-వైన్ షాపులో నిబంధనాలు భేఖాతర్**

**-మత్తు వీడని సంబంధిత అధికారులు**

*ఎల్కతుర్తి ప్రభాతవార్త:*

మండలంలో వివిధ గ్రామాలలో బెల్ట్ షాపుల దందా రోజురోజకీ పెరుగుతూనే ఉంది. మండలంలో 19 గ్రామపంచాయతీలు ఉండగా ఒక్కొక్క గ్రామంలో 10 నుండి 20 బెల్ట్ షాపులు ఉండడం గమనార్హం. ఈ యొక్క బెల్ట్ షాపులపై ఒక్కొక్క మద్యం సీసపై రూ.50 నుండి రూ.60 వరకు బెల్ట్ షాప్ యాజమానులు వసూలు చేస్తున్నప్పటికీ వైన్ షాపు యజమానులు సిండికేట్‌గా ఏర్పాటు చేసి ప్రజలపై పెనుబారం మోపి యువతను మత్తులోకి దింపడమే కాకుండా మద్యం మత్తులో యువత కనిపిస్తూ గ్రామాల్లో ఏ టైంలో చూసిన బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా దొరుకుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాప్‌లపై నిషేధం ఉంచినప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ప్రజలు మండి పడుతున్నారు. మండల కేంద్రంలో ఉన్న రెండు వైన్ షాపులో పర్మనెంట్ రూంలో ఎక్కడపడితే అక్కడనే తినుబండరాలు పడేసిన వ్యర్ధపదార్థాలు ఉండి ఈగలకు, దోమలకు నిలయంగా మారింది. అలాగే ఫుడ్ సెక్షన్‌లో ఆయిల్ పదార్థాలు, ఇతర తిను బండారాలు కనీస సౌకర్యాలు లేనందున రుచి వాసన లేక తిను పదార్థాలు కుళ్ళిన వాసనతో అమ్ముచున్నారని మందు ప్రియులు తెలియజేస్తున్నారు. వైన్ షాపులలో తిను బండరాలు తినడం వల్ల రోగాల పాలు అవ్వడమే తప్ప షాపులపై ఫుడ్ ఆఫీసర్లు గాని, సెక్షన్ అధికారులు గానీ పట్టించుకోకపోవడంపై సంబంధిత అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా తెలియడంతో రైతులు ప్రజలకు ఆర్థిక ప్రాణ నష్టాలకు గురైవుచున్నరని అన్నారు. సంబంధిత అధికారుల తక్షణమే వైన్ షాపులపై బెల్ట్ షాపుల యజమానులపై చర్యలుతీసుకోవాలని ప్రజలు తెలియజేస్తున్నారు.

# పౌర హక్కుల దినోత్సవం తప్పనిసరిగా నిర్వహించాలి

**-రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

*నల్లబెల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*



రెవిన్యూ అధికారులు తప్పనిసరిగా(సివిల్ రైట్స్ డే) పౌర హక్కుల దినోత్స వం ప్రతినెల చివరి రోజు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికా రులను ఆదేశించారు.గత కొంత కాలంగా సివిల రైట్స్ డే కార్యక్రమం నామమాత్రంగా జరగడం మరికొన్ని చోట్ల జరగక పోవడం పట్ల తెలంగాణ దళిత విద్యా వంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య వరంగల్ జిల్లా కలెక్టర్కు రాత పూర్వకంగా ఫిర్యాదు విన్నవించుకోవడంతో దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ రెవెన్యూ డివిజనల్ అధికారితో పాటు అన్ని మండల రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ ఆదేశాలు జారీ చేయడంతో బట్టు సాంబయ్యతో పాటు పలువురు విద్యావేత్తలు, మేధావులు కలెక్టర్కు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు హర్షం వ్యక్తం చేశారు.

# ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ ప్రక్రియ పరిశీలన

**-ఈసీఐఎల్ ఇంజనీర్లకు పలు సూచనలు**

**-కలెక్టర్ ప్రావీణ్య, కేంద్ర ఎఫ్ఎల్‌సీ పరిశీలకులు తిలైవెల్**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :*



ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని పాండిచేరి రాష్ట్ర ఎఫ్ఎల్‌సీ నోడల్ అధికారి, ఎఫ్ఎల్‌సీ జిల్లా పరిశీలకులు తిలైవెల్.బి అన్నారు. ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎంల గోదాముల వద్ద కొనసాగుతున్న ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ ప్రక్రియ గురించి ఆయన ఆర్డీవో, అధికా రులను అడిగి తెలుసుకుని కొనసా గుతున్న ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను తిలైవెల్.బి పరిశీ



లించారు. ప్రతీ ఎఫ్ఎల్‌సీ ని క్షుణ్ణంగా పరిశీ లించాలని ఈసీఐఎల్ ఇంజనీర్లకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర, ఎన్నికల పర్యవేక్షకులు రమేష్, నాయబ్ తహసీల్దార్లు హనీఫ్, రంజిత్, రాజకీయ పార్టీల ప్రతినిధులు అనిల్‌కుమార్, రాజేష్, వసీం, ఈసీఐఎల్ ఇంజనీర్లు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రవీణ్‌కు మాజీమంత్రి పరామర్శ

*పెద్దవంగర,ఫిబ్రవరి11,ప్రభాతవార్త*

మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన గ్రామ బీఆర్ఎస్ పార్టీ సోసల్‌మీడియా అధ్యక్షుడు పోతుగంటి ప్రవీణ్ అనారోగ్యంతో తొర్రూరులో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నాయకులు ఉన్నారు.



# వేములవాడలో జన జాతర

- రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు
- మేడారం జాతర నేపథ్యంలో భారీగా తరలివస్తున్న భక్తజనం
- స్వామివారిని దర్శించుకున్న 50వేల మంది భక్తులు





**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జన జాతర కొనసాగుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాకుండా దేశం నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. వేకువ జాము నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తారు. పవిత్ర ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకొని, క్యూలైన్‌ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ నెల మేడారం సమ్మక్క జాతర నేపథ్యంలో భారీగా భక్తులు తరలి వస్తున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారి దర్శనానికి ఐదు గంటల సమయం పట్టింది. స్వామివారిని 50వేల పైచిలుకు భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు.

# బీఆర్‌ఎస్‌తో ఎప్పటికీ బీజేపీకి పొత్తు ఉండదు





- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్

**కథలాపూర్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌తో బీజేపీ ఎప్పటికీ పొత్తు పెట్టుకోదని, బీజేపీ ఎప్పుడు స్వతంత్రంగానే పోటీలో నిలుస్తుందని కరీంనగర్ ఎంపీ, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ప్రజాహిత పాదయాత్రలో భాగంగా మండలంలోని సిరికొండ గ్రామంలో శనివారం బస చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కొత్త రకం ప్రచారాలు మొదలుపెట్టిందని బీజేపీ, బీఆర్‌ఎస్ ఎప్పటికీ పొత్తు ఉండదన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్, దేశంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ మూడవసారి ప్రధాని అవుతారన్నారు. కార్యకర్తలంతదా బీజేపీ విజయానికి సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, జిల్లా బీజేపీ కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్‌రావు, బద్రి సత్యం, మల్యాల మారుతి, కాసోజి ప్రతాప్, కొడిపల్లి రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణాన్ని చేపట్టండి

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఆఫీస్ సమీపంలో ఉన్న అంబేద్కర్ భవన నిర్మాణాన్ని చేపట్టి, దళిత బహుజన వర్గాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్‌కు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌కార్యాలయంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పలు సమస్యలు చర్చకు వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం పరంగా నిధులు మంజూరీ అయి ఉన్నప్పటికీ అంబేద్కర్ భవన నిర్మాణాన్ని చేపట్టడంలో నిర్లక్ష్యం జరుగుతుందని, తక్షణమే అంబేద్కర్ భవన నిర్మాణాన్ని చేపట్టి, దళిత వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణాన్ని చేపట్టాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జిల్లా అధ్యక్షులు లంక సదయ్య, నాయకులు కొంకటి లక్ష్మణ్, మైస రాజేష్, కాంపల్లి సతీష్, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, మంతెన లింగయ్య, పాల రాజేశం, మాటూరు దుర్గయ్య, బొంకూరి నవీన్ బాబులున్నారు.

# నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

- డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్‌వికె శ్రీనివాస్




**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాను సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్‌వికె శ్రీనివాస్ ఆదివారం సందర్శించారు. ముందుగా ఓసిపి 3 వ్యూపాయింటగ్ ద్వారా పని స్థలాలను పరిశీలించి, ఉత్పత్తి మెరుగదలకు చేపట్టాల్సిన పనులపై ఏరియా అధికారులకు సూచనలు చేశారు. వారికి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ఏరియాలో ఉత్పత్తి, లక్ష్యాలను సాధించుట కొరకు తీసుకుంటున్న చర్యలను, చేపడుతున్న ప్రణాళికల గురించి వివరించారు. అక్కడి నుంచి ఓసిపి 3 ఫేజ్ 2లో ఓబి తొలగించే గుత్తేదారులతో మాట్లాడి బొగ్గు అవసరాల దృష్ట్యా ఉత్పత్తికి అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. రాబోయే రోజుల్లో వార్షిక లక్ష్యాల సాధనకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు ఈ సందర్భంగా డైరెక్టర్ దిశా నిర్దేశం చేశారు. వారి వెంట ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, సర్వే అధికారి నర్సింగ రావు, ఏరియా పర్యావరణ అధికారి సురేష్‌బాబు, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఇతర అధికారులున్నారు.

# ఆస్పత్రి దారి ఇలా.. వెళ్లేది ఏలా

- అధ్వాన్నంగా లింగన్నపేట ఆస్పత్రి రహదారి



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** అధికారుల నిర్లక్ష్యం, ప్రాంత నాయకుల వైఫల్యం నిత్యం ఆస్పత్రికి వచ్చే రోగులకు అవస్థలు తప్పడంలేదు. గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రహదారి నడువలేని పరిస్థితి నెలకొనివుంది. మానేరు వాగు కాల్వ ద్వారా పొలాలకు వెళ్లే నీరు రహదారిపై ప్రవహిస్తుండం ఆస్పత్రికి వెళ్లేందుకు పలువురు నానా అవస్థలు పడుతున్నారు. నీరు వెళ్లే రహదారి వెంట పైప్‌లైన్ వేయడంలో ఆర్‌అండ్‌బి, ఐబి శాఖలకు చెందిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నెలల గడుస్తున్న ఆస్పత్రికి వెళ్లే రహదారికి మరమ్మత్తులు చేయాలని ప్రాంత వాసులు పలుమార్లు విన్నవించిన అధికారులు, నాయకులు తమకేమిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు తప్ప ఏలాంటి చర్యలు తీసుకోవడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆస్పత్రికి వచ్చే అధికారులు, నాయకులకు ఆస్పత్రి రహదారి పట్ల కనిపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఆస్పత్రికి వచ్చే వెళ్లే పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. వివిధ ఆరోగ్య సమస్యలపై నిత్యం ఆస్పత్రికి వచ్చే రోగులు ఆస్పత్రికి రావడానికి పలు ఇబ్బందులు పడుతున్నారు. వయోవృద్ధులు అదుపుతప్పి కాలువలో ఎక్కడ పడిపోతారోనని భయందోళన చెందుతున్నారు. అధికారులు తక్షణం స్పందించి ఆస్పత్రికి వెళ్లే రహదారిని బాగుచేయాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆస్పత్రి వైద్యాధికారి రమేష్‌ను వివరణ కోరగా ఆస్పత్రికి వెళ్లే రహదారి వెంట పైప్‌లైన్ వేయాలని ఆర్‌అండ్‌బి, ఐబి అధికారులకు పలు మార్లు విన్నవించినట్లు తెలిపారు. వారు ఇప్పటివరకు ఏలాంటి చర్యలు తీసుకోవడంలేదని పేర్కొన్నారు.



# హిందూమతాన్ని ప్రేమిస్తా ఇతర మతాలను గౌరవిస్తా

- నేను ఒక మతానికి చెందిన వ్యక్తిని కాదు - ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి
- ఈద్గా మరమ్మత్తుల పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** హిందూ మతాన్ని ప్రేమిస్తా,ఇతర మతాలను గౌరవిస్తానని,నేను ఒక మతానికి చెందిన వ్యక్తిని కాదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి వద్ద ఈద్గా ఫ్లోరింగ్ పనుల మరమ్మత్తుల పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలో కాంగ్రెస్‌పార్టీ ఉంది అవకాశం ఉంది ఈద్గా అభివృద్ధి మరమ్మత్తుల పనులను చేయగలుగుతున్నానని,అన్ని మతాలను గౌరవిస్తానని,ఎదుటి మతాన్ని గౌరవించినప్పుడే మన మతాన్ని ప్రేమించినట్లు అని అన్నారు.జగిత్యాలలో గుడిల నిర్మాణానికి నేను కేటాయించిన నిధులు ఎవరు కూడా కేటాయించలేదని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో దేవాలయాల నిర్మాణంలో ఆర్థిక సహాయంగా ముందుండేది జీవన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు.ఈద్గా స్థలం వివాదస్పదంగా ఉన్నప్పుడు ఎవరు నష్టపోకుండా ప్రాంత ప్రజలకు రోడ్డు నిర్మాణం చేసి ఈద్గా కంపౌండ్ వాల్ నిర్మాణం చేసానని గుర్తుచేశారు.అలాగే ఈద్గా ఫ్లోరింగ్ మరమ్మత్తుల పనులను పూర్తి చేయిస్తానని అన్నారు.ముస్లిం కమిటీ సోదరుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఈద్గా మరమ్మత్తుల పనుల పూర్తి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఫిషర్ సెల్ అధ్యక్షుడు మెట్ట సాయికుమార్,పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,మాజీ మున్సిపల్ చైర్మన్ మన్సూర్,కాంగ్రెస్‌పార్టీ టౌన్ మైనార్టీ ప్రెసిడెంట్ నేహాల్,కాంగ్రెస్ నాయకులు హాజరు జులుప్వే మోయిజ్ ముజీబ్ కమల్ మక్బూల్ తదితర మైనార్టీ నాయకులు ఉన్నారు.